SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక    తెలుగు దినపత్రిక

సమయం
విలేకరులు కావలెను
ఫోన్ నెం : 99483 13985/ 89789 80131

సంపుటి: 18 | సంచిక: 340 | ఎడిటర్ : విక్రం కుమార్ | శనివారం 23 ఆగస్టు 2025 | ప్రచురణ : హైదరాబాద్ | పేజీలు: 12 | వెల:రూ.5 |




## మండలానికో అంబులెన్స్

తెలంగాణలో గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిలో ముందంజ

జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తాం

ప్రజాభవన్ కార్యక్రమంలో డిప్యూటి సీఎం భట్టి

యాదాద్రి పవర్ ప్లాంట్ నిర్వాసితులు 320మందికి ఉద్యోగ పత్రాలు

**హైదరాబాద్, ఆగస్టు 22:** సీఎస్ఆర్ నిధులతో ప్రతి మండలానికి అంబులెన్స్ ఏర్పాటు చేస్తాం అని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురుకులాల విషయంలో ప్రభుత్వం నిర్దిష్ట ప్రణాళికలతో వెళ్తోంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎనర్జీ పాలసీ తీసుకొచ్చాం. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నాం అని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ భూ నిర్వాసితులకు ప్రజాభవన్‌లో 320మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన భట్టి.. దాదాపు 500 మంది నిర్వాసితులకు ఉద్యోగాలు ఇస్తున్నామని చెప్పారు.



మిగతా 2 లో

## సమస్య వస్తే స్పందించడం కాదు..

# ముందు జాగ్రత్తలు అవసరం


కృష్ణా,గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం చంద్రబాబు సమీక్ష

- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సీఎం ఆదేశాలు
- ఎరువుల లభ్యత, సరఫరా, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన సీఎం
- కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపై ఆరా తీసిన ముఖ్యమంత్రి
- ఢిల్లీ నుంచి సీఎస్, డీజీపీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ

కృష్ణా, గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దిల్లీ పర్యటనలో ఉన్న ఆయన.. వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సీఎస్, డీజీపీ, ఇతర ఉన్నతధికారులతో మాట్లాడారు. ఎరువుల లభ్యత, సరఫరా, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించారు. కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటన పైనా చంద్రబాబు ఆరా తీశారు. లంక గ్రామాల ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని దిశానిర్దేశం చేశారు.

**అమరావతి:** గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు

మిగతా 5 లో





## 25న తెలంగాణ కేబినెట్ భేటీ

బిసి రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ
కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

02

## సాస్కి కింద అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించండి

కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు



5

## ఎన్డీఏలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతు ఇస్తాం

రాధాకృష్ణన్‌ను కలిసి అభినందించిన చంద్రబాబు

## కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురు

- పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ
- అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం
- హైకోర్టుకు వివరించి ప్రభుత్వం
- విచారణ నాలుగు వారాలకు వాయిదా




మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది.

02



## కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత

03

## బీజేపీకి బీటీమ్‌గా వైసీపీ

ముసుగు తొలగిందన్న షర్మిల



**నంబర్ వన్- విజయవాడ :** బీజేపీకి వైసిపి పార్టీ బి టీమ్ అని నిజ నిర్ధారణ జరిగిందని ఎపి పిసిసి అధ్యక్షురాలు షర్మిల తెలిపారు. బిజెపి ముందు వైసిపి ముసుగు మళ్లీ తొలగించిందని అన్నారు. ఈ సందర్భంగా షర్మిల మీడియాతో మాట్లాడుతూ..ఉపరాష్ట్రపతి ఎన్నికలో ఎన్డియే అభ్యర్థికి మద్ధతుతో మ-రోసారి తేటతెల్లమైందని, రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది

మిగతా 5 లో

## సిపిఐ కార్యదర్శిగా కూనంనేని



వరుసగా రెండోసారి ఎన్నిక

03

## సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ

సహస్రను ఇంటి పక్కన బిల్డింగ్‌లోనే ఉండే పదో తరగతి బాలుడు హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. దొంగతనం కోసం ఇంట్లోకి చొరబడగా, బాలికను చూసి, భయపడి ఆమెను హత్య చేశాడు.



02

## సూపర్ సిక్స్ అంటూ ప్రచారార్భాటం

రాష్ట్రంలో పడకేసిన వ్యవసాయ శాఖ
రైతులకు యూరియా అందక ఆందోళన
మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి విమర్శలు



5



# 25న తెలంగాణ కేబినేట్ భేటీ

## బీసీ రిజర్వేషన్లు, స్థానిక ఎన్నికలపై చర్చ

## కాళేశ్వరం నివేదికపైనా చర్చించే అవకాశం

**హైదరాబాద్, ఆగస్ట్ 22 :** తెలంగాణ మంత్రివర్గ సమావేశం సచివాలయంలో ఈనెల 25న సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముందని సమాచారం. మరో వైపు పంచాయతీ ఎన్నికల కోసం హైకోర్టు విధించిన గడువు సెప్టెంబరు 30తో ముగియనుంది. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, ఎన్నికలపై కేబినెట్ నిర్ణయం తీసుకునే అవకాశముంది. శనివారం జరగనున్న టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో కాంగ్రెస్ పార్టీ వ్యూహం ఖరారు కానుంది. రాష్ట్రపతి వద్ద తేలకపోతే పార్టీ పరంగా బీసీలకు 42శాతం సీట్లు- ఇవ్వాలని నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సోమవారం జరగనున్న కేబినెట్ సమావేశంలో పాత రిజర్వేషన్ల ప్రకారం.. ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకొని రాష్ట్ర ఎన్నికల సంఘానికి సమాచాం పంపించే వీలుంది. కాళేశ్వరం కమిషన్ నివేదిక అంశంలో హైకోర్టు విచారణపై కూడా చర్చించి.. అసెంబ్లీ సమావేశాల నిర్వహణపై కూడా నిర్ణయం తీసునే అవకాశం ఉంది. దీనికోసం ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. కాళేశ్వరం నివేదికపై ఎప్పుడు చర్యలు తీసుకుంటారని ఇటీవల హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించగా అసెంబ్లీలో నివేదిక ప్రవేశపెట్టిన అనంతరం చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. ఈ నేపథ్యంలో కాళేశ్వరం నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెట్టేందుకు ఈ భేటీలో తేదీలను ఖరారు చేయనున్నట్టు-గా తెలుస్తోంది.

# వైద్యశాఖలో ఖాళీల భర్తీకి నిర్ణయం

## 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్



**హైదరాబాద్,ఆగస్ట్22 :** తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైంది. 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి రేవంత్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆయా దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ గడువు విధించింది తెలంగాణ ప్రభుత్వం. ఈ పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరుగనున్నాయి. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ- హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగవనున్నాయి. పల్లెలకు స్పెషాలిటీ- వైద్య సేవలు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. మరో 7 వేల పోస్టులకు భర్తీ పక్రియ కొనసాగుతోంది.

# సహస్ర హంతకుడు పక్కింటి బాలుడు

## దొంగతనానికి వచ్చి హత్య చేసినట్లు గుర్తింపు

## బాలుడిని అదుపులోకి తీసుకుని విచారణ



**హైదరాబాద్,ఆగస్ట్ 22:** నగరాన్ని కలచివేసిన కూకట్‌పల్లి బాలిక సహస్ర హత్య కేసులో పోలీసులు కీలక పురోగతి సాధించారు. 12 ఏళ్ల బాలికను హత్య చేసిన నిందితుడిని గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దర్యాప్తులో భాగంగా పోలీసులు అనుమానితులపై దృష్టి సారించగా, సహస్ర ఇంటికి పక్కనే ఉన్న భవనంలో నివసిస్తున్న పదవ తరగతి విద్యార్థి ఈ హత్యకు కారణమని తేలింది. అతడు దొంగతనం కోసం సహస్ర ఇంట్లోకి వెళ్లగా, ఆ సమయంలో బాలికను చూసి భయపడి ఆమెను హతమార్చినట్లు విచారణలో వెల్లడైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. సహస్ర హత్య వెనుక ఉన్న నిజం వెలుగులోకి రావడంతో, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ ఘటనతో కూకట్‌పల్లి ప్రాంతం తీవ్ర కలకలం రేపింది. చిన్నారి హత్యకు కారణమైన నిందితుడు ఒక స్కూల్ విద్యార్థి కావడం స్థానికులను మరింత షాక్‌కు గురి చేసింది. ప్రస్తుతం పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# సూర్యాపేటలో సుపారీ గ్యాంగ్ కలకలం

## మర్డర్ నుంచి తప్పించుకున్న ముగ్గురు

**సూర్యాపేట, ఆగస్ట్ 22:** సూర్యాపేట జిల్లా కేంద్రంలో మరోసారి సుపారీ మర్డర్ యత్నం బయటపడడంతో స్థానికంగా కలకలం చెలరేగింది. సమాచారం ప్రకారం, ఓ బైక్‌పై ప్రయాణిస్తున్న ముగ్గురిని లక్ష్యంగా చేసుకుని ఒక సుపారీ గ్యాంగ్ కారులో వెంబడించింది. అప్రమత్తమైన వారు వెంటనే బైక్ దిగి సమీపంలోని వైన్స్‌లోకి పరుగెత్తడంతో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. వైన్స్‌లో ఉన్న స్థానికులు గ్యాంగ్‌పై దాడికి దిగగా, పరిస్థితి చేజారిపోతుందనుకున్న వారు తాము వచ్చిన కారులో అక్కడి నుంచి పరారయ్యారు. ఈ సంఘటనతో ప్రజల్లో గందరగోళం నెలకొంది. ఇక, ఇదే ప్రాంతంలో రెండు నెలల క్రితం కూడా ఇలాంటి సుపారీ మర్డర్ యత్నం జరిగినట్లు- స్థానికులు గుర్తుచేస్తున్నారు. అప్పటి నుంచి పెద్దగా శాంతించని ఈ పరిణామాలు మళ్లీ చోటు-చేసుకోవడంతో ఇక్కడ సుపారీ గ్యాంగ్‌ల దాడులు పెరుగుతున్నాయా?‘ అనే సందేహం కలుగుతోంది. వరుసగా ఇలాంటి ఘటనలు జరగడం వల్ల సూర్యాపేటలో భయాందోళనలు మరింత పెరిగాయి.




# సీఎస్ఆర్ నిధులతో మండలానికో అంబులెన్స్

మొదటి పేజీ తరువాయి

ఆనాడు భూములిచ్చింది ఇందిరమ్మే.. ఈనాడు ఉద్యోగాలు ఇస్తోంది ఇందిరమ్మ సర్కారేనని తెలిపారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని తప్పుడు ప్రచారంచేశారు..కాంగ్రెస్ అంటేనే కరెంట్ అని నిరూపించామన్నారు భట్టి విక్రమార్క. ఉద్యోగ అవకాశాల ద్వారా పేదరికాన్ని జయించవచ్చని భట్టి విక్రమార్క అన్నారు. విద్య ద్వారా సామాజిక, ఆర్థిక వెనుకబాటును జయించవచ్చన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్, సీఎస్ఆర్ నిధులతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. దీనిలో 2,600 మంది విద్యార్థులు చదువుకునేలా వసతులు కల్పిస్తున్నామన్నారు. కన్వెన్షన్, నాన్‌కన్వెన్షన్ ఎనర్జీ అందించే దిశగా చర్యలు చేపడుతున్నాం. దేశంలో అత్యధిక గ్రీన్ పవర్ ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా నిలుస్తున్నాం. రాష్ట్రంలో 29 లక్షల వ్యవసాయ కనెక్షన్లకు ఉచితంగా విద్యుత్ అందిస్తున్నాం. 51 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. ఇకపోతే రాష్ట్రంలో పవర్ ప్రాజెక్టులు కట్టింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. అధికారంలోకి రాగానే న్యూ ఎనర్జీ పాలసీ తీసుకొచ్చామన్నారు. 51 లక్ష కుటుంబాలకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని తెలిపారు. ఏటా రూ.17 వేల కోట్లు- ప్రభుత్వం విద్యుత్ శాఖకు కడుతోందన్నారు భట్టి. విద్యతో పేదరికాన్ని జయించవచ్చని చెప్పారు భట్టి. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తామన్నారు. 5 ఎకరాల్లో యంగ్ ఇండియా



స్కూల్ ఏర్పాటు- చేసి 2600 మంది విద్యార్థులు చదువుకునే వసతులు కల్పిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తాం

దేశంలో ఉత్తమ గ్రీన్ పవర్ ఉత్పత్తికి కేంద్రంగా తెలంగాణ ఉందని, జనవరి 15 నాటికి యాదాద్రి పవర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేస్తామని అన్నారు. యాదాద్రి పవర్ ప్లాంట్ పరిసరాల్లో విద్య, వైద్య సౌకర్యాలను కల్పిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ అంటేనే కరెంట్.. కరెంటు అంటేనే కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అబద్ధపు ప్రచారం చేశారని మండిపడ్డారు. రెప్పపాటు కూడా విద్యుత్ పోకుండా చర్యలు చేపడుతున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇప్పుడు 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తున్నామని అన్నారు. వరి ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ నంబర్ వన్ గా నిలిచిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ థర్మల్ ప్రాజెక్ట్‌లో తాతల కాలం నుంచి వచ్చిన భూమిని త్యాగం చేసిన వారు ఉన్నారని, వారి త్యాగాన్ని వెలకట్టలేమని కొనియడారు. ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో నిర్వాసితులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో మేము ఇస్తున్న ఉద్యోగ నియామక పత్రాలపై దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మీరు ఉద్యోగాలు ఇచ్చి,నియామక పత్రాలు ఇస్తామంటే మేము ఏమైనా అడ్డుకున్నామా? అని ప్రశ్నించారు. మీరు ఇవ్వలేదు కాబట్టి.. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి ప్రత్యేక చొరవతో నేడు ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చుకుంటున్నామని అన్నారు. దాదాపు 335 రైతు కుటుంబాలకు ఇవాళ నియామక పత్రాలు ఇచ్చినట్లు వెల్లడించారు.

# ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల హల్‌చల్

## రూ.2.5 కోట్లు దోచుకున్న ముఠా ● ఓ మహిళ సహా ఇద్దరి అరెస్ట్




**న్యూఢిల్లీ,ఆగస్ట్22 :** దేశ రాజధాని ఢిల్లీలో నకిలీ సీబీఐ అధికారుల చేతివాటం కలకలం సృష్టించింది. సీబీఐ అధికారులుగా నటిస్తూ ఒక ముఠా ఏకంగా రూ.2.5 కోట్లు దోచుకుంది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. దర్యాప్తులో భాగంగా కేసుతో సంబంధం ఉన్న ఒక మహిళతో సహా ఇద్దరు నిందితులను అరెస్టు చేసి, వారి నుంచి రూ.కోటికి పైగా నగదును స్వాధీనం చేసుకున్నట్లు- పోలీసులు తెలిపారు. ఈ ఘటన తూర్పు ఢిల్లీలోని వివేక్ విహార్ ప్రాంతంలో వెలుగుచూసింది. ఘజియాబాద్లోని ఇందిరాపురం సమీపంలో నివసిస్తున్న వ్యాపారస్థుడు మన్రైత్‌ను పలువురు నకిలీ సీబీఐ అధికారులు టార్గెట్ చేసి అతని కార్యాలయంలో నుంచి దాదాపు రూ.2.5 కోట్ల దోచుకెళ్లారు. ఆగస్టు 19న మన్రైత్ తన స్నేహితుడు రవిశంకర్‌ను తన ఆఫీస్ నుంచి రూ.1.10 కోట్లు- తన ఇంటికి తీసుకురావాలని చెప్పాడు. దీంతో రవిశంకర్ నగదు బ్యాగుతో బయటకు రాగానే, నలుగురు వ్యక్తులు రెండు కార్లలో వచ్చారు. వారిలో ఒక మహిళ కూడా ఉంది. వచ్చిన వాళ్లు తమను తాము సీబీఐ అధికారులమని పరిచయం చేసుకొని రవిశంకర్‌పై దాడి చేసి, డబ్బు బ్యాగును లాక్కున్నారు. తర్వాత ఆయను బలవంతంగా ఆఫీసు లోపలికి తీసుకెళ్లి, అక్కడ ఉన్న మన్రోత్ ఉద్యోగి దీపక్ మహేశ్వరిని కొట్టారు. అనంతరం వారు ఆఫీసులో ఉంచిన మిగిలిన నగదును కూడా తమతో తీసుకెళ్లారు. ఈక్రమంలో ముఠా సభ్యులు వారిద్దరిని కూడా వారితో బందీలుగా తీసుకెళ్లారు. అనంతరం చింతామణి అండర్పాస్ దగ్గర రవిశంకర్‌ను, నిగంబోధ్ ఘాట్ దగ్గర మహేశ్వరిని వదిలి వెళ్లారు. విషయం తెలుసుకొని మన్రైత్ వివేక్ విహార్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. డీసీపీ ప్రశాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. సంఘటన స్థలం, చుట్టు-పక్కల ప్రాంతంలోని సీసీటీ-వీ ఫుటేజ్‌లను పరిశీలించగా, నిందితులు వాడిన వాహనాలు ఢిల్లీలోని సాకేత్లో ఉన్న ఒక ఎన్జీఓ పేరుతో అద్దెకు తీసుకున్నట్లు- తేలిందన్నారు. ఈక్రమంలో ఫరీదాబాద్ నుంచి ఇద్దరు అనుమానితులను అరెస్టు చేశామన్నారు. వారిలో ఒకరు అస్సాంకు చెందిన పపోరి బారువా (31) అనే మహిళ కాగా, మరోకరు తుగ్లకాబాద్‌కు చెందిన దీపక్(32)గా గుర్తించినట్లు తెలిపారు. ఈ మహిళ ఒక ఎన్జీఓకు కార్యదర్శిగా పని చేస్తుందని, నిందితుల నుంచి రూ.1.08 కోట్లు- స్వాధీనం చేసుకున్నట్లు- తెలిపారు. మిగిలిన వారిని కూడా గుర్తించామని, అతి త్వరలో వారిని కూడా అరెస్టు చేస్తామన్నారు.

# లైసెన్స్‌డు కేబుల్స్ తప్ప అన్నీ తొలగించండి

## పుట్టినరోజు నాడే బాలుడు తండ్రికి కొరివి పెట్టాడు

## ఈ ఘటన తనను ఎంతో కలచి వేసింది

## కేబుల్ వైర్ల తొలగింపు విచారణలో జస్టిస్ బీమపాక

**హైదరాబాద్,ఆగస్ట్22 :** పుట్టిన రోజు నాడే తండ్రికి తలకొరివి పెట్టిన బాలుడు ఘటనపై జస్టిస్ నగేష్ బీమాపాక ఉద్వేగ భరిత వ్యాఖ్యలు చేశారు. కేకు కోయాల్సిన తొమ్మిదేళ్ల బాలుడు తలకొరివి పెట్టడం తనను తీవ్రంగా కలచి వేసిందని జస్టిస్ నగేష్ భావోద్వేగానికి గురయ్యారు. విద్యుత్ ప్రమాదంపై ఎవరికి వారు చేతులు దులుపుకుంటే ఎలా అని ప్రశ్నించారు. ప్రజల ప్రాణాలకు బాధ్యులు ఎవరని జస్టిస్ నగేష్ బీమాపాక ప్రశ్నించారు. ఈ ఘటనతో ప్రతి హృదయం పగిలిపోయిందని.. అందరం బాధ్యులమేనని జస్టిస్ నగేష్ పేర్కొన్నారు. ఈ విషయంలో సమాజం సిగ్గుతో తలదించుకోవాలని జస్టిస్ బీమాపాక నగేష్ చెప్పుకొచ్చారు. నెట్‌వర్క్ కేబుల్ వైర్ల వ్యవహారంపై తెలంగాణ హైకోర్టులో శుక్రవారం మరోసారి విచారణ జరిగింది. రామంతాపూర్ ఘటన తర్వాత హైదరాబాద్‌లోని పలు ఏరియాల్లో కేబుల్ వైర్లను విద్యుత్ అధికారులు కట్ చేశారు. వైర్లకు తిరిగి కనెక్షన్ ఇచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ఎయిర్టెల్ సంస్థ కోరింది. అయితే, ఎయిర్టెల్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. లైసెన్సు తీసుకున్న కేబుల్స్ తప్ప ఏవీ ఉంచవద్దని జస్టిస్ నగేష్ బీమాపాక ఆదేశాలు జారీ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటంపై జస్టిస్ నాగేష్ బీమాపాక సీరియస్ అయ్యారు. రామంతాపూర్‌లో ఐదుగురు మరణించిన ఘటనను ఈ సందర్భంగా జడ్జి ప్రస్తావించారు. తదుపరి విచారణను వచ్చే సోమవారానికి తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది.

# కేసీఆర్, హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురు



## పీసీ ఘోష్ కమిషన్‌పై స్టేకు నిరాకరణ

## అసెంబ్లీలో చర్చించాకే ముందుకు వెళతాం

## హైకోర్టుకు వివరించి ప్రభుత్వం

## విచారణ నాలుగు వారాలకు వాయిదా

హైదరాబాద్, ఆగస్ట్ 22: మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి హైకోర్టు నిరాకరించింది. విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. పూర్తిస్థాయి కౌంటర్‌ను దాఖలు చేయాలని అడ్వకేట్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తరువాతే తదుపరి చర్యలు ఉంటాయని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. ప్రస్తుతం కేసీఆర్, హరీష్‌రావు ఎమ్మెల్యేలు కాబట్టి.. అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పింది. ప్రభుత్వంపై కూడా హైకోర్టు సీరియస్ అయింది. ముందస్తుగా మీడియా సమావేశం నిర్వహించి.. 60 పేజీల రిపోర్ట్ బయట పెట్టడాన్ని హైకోర్టు తప్పుబట్టింది. అన్ని పబ్లిక్ డొమైన్ నుంచి వెంటనే రిపోర్ట్ తొలగించాలని ఆదేశించింది. కమిషన్ 8ఇ, 8ఈ నోటీసులు ఇవ్వకుండా.. పిటీషనర్లపై ఆరోపణలు చేయడం చట్టవిరుద్ధమని అభిప్రాయ పడింది. మూడు వారాల్లో వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఇక రాజకీయ కక్ష సాధింపులో భాగంగానే రేవంత్ ప్రభుత్వం కమిషన్ వేసిందని కేసీఆర్, హరీష్‌రావు హైకోర్టును ఆశ్రయించారు. కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో చోటు చేసుకున్న అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టివేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై తెలంగాణ హైకోర్టులో విచారణ కొనసాగింది. అందులో భాగంగా శుక్రవారం కేసీఆర్, హరీష్‌రావు పిటిషన్లపై వాదనలు ముగిశాయి. మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లను ఆదేశించింది. దీనిపై మధ్యంతర ఉత్తర్వులు అవసరం లేదన్న హైకోర్టు స్పష్టం చేసింది. జస్టిస్ పీసీ ఘోష్ నివేదిక.. పబ్లిక్ డొమైన్‌లో పెట్టి ఉంటే.. దానిని వెంటనే తొలగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. అయితే పిటిషనర్లు కోరిన విధంగా స్టే మాత్రం ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీష్‌రావుకు హైకోర్టులో నిరాశ ఎదురైనట్లు అయింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై ప్రభుత్వ నిర్ణయాన్ని కోర్టుకు అడ్వకేట్ జనరల్ శుక్రవారం తెలియజేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై అందిన నివేదికను అసెంబ్లీలో ప్రవేశ పెడతామని కోర్టుకు స్పష్టం చేశారు. అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అంటే.. ఈ నివేదికపై అసెంబ్లీలో చర్చించిన అనంతరం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కోర్టుకు ఏజీ వివరించారు. అంతలో హరీష్ రావు తరఫు న్యాయవాది సుందరం తన వాదనలు వినిపిస్తూ.. మొత్తం కమిషన్ నివేదికపై స్టే ఇవ్వాలని కోరారు. ఈ నివేదికను అడ్డం పెట్టుకుని తమ పిటిషనర్లపై చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఆయన కోర్టుకు విన్నవించారు. ఈ నేపథ్యంలో తమ వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోరుతున్నామని కోర్టు దృష్టికి న్యాయవాది సుందరం తీసుకు వెళ్లారు. అంతేకాకుండా.. జస్టిస్ పీసీ ఘోష్ నివేదికను అసెంబ్లీలో కంటే.. ముందే మీడియాకు ఇచ్చి.. తమ పిటిషనర్ల పరువుకు భంగం కలిగించారని కోర్టుకు న్యాయవాది సుందరం తెలిపారు. ఆ క్రమంలో ఈ నివేదిక అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటు-ందని కోర్టుకు ఏజీ వివరించారు. బీఆర్ఎస్ హయాంలో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు పగుళ్లు ఏర్పడ్డాయి. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం.. ఈ ప్రాజెక్ట్ నిర్మాణంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను నియమించింది. దాదాపు 13 నెలల పాటు వందలాది మందిని విచారించింది. అలాగే మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు హరీష్ రావు, ఈటల రాజేందర్‌లను సైతం విచారించి.. కమిషన్ నివేదికను ప్రభుత్వానికి అందజేసింది. ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి కర్మ, కర్త, క్రియా అంతా కేసీఆర్ అంటూ ఈ విచారణలో తేటతెల్లమైంది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ నివేదికను రద్దు చేయాలంటూ బీఆర్ఎస్ అగ్రనేతలు కేసీఆర్, హరీష్ రావులు తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు.

# బీజేపీ అధ్యక్షుడి రామ్ అరెస్ట్ దుర్మార్గం

## బీజేపీ అంటే ఎందుకంత భయం

## ప్రభుత్వంపై బండి విమర్శ



**హైదరాబాద్,ఆగస్ట్22 :** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అరెస్టును కేంద్ర మంత్రి బండి సంజయ్ ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తుంటే ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా భారత రాష్ట్ర సమితి బాటలోనే నడుస్తోందని మండిపడ్డారు. అరెస్టులతో వైఫల్యాలు కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం యత్నిస్తోందని విమర్శించారు. తక్షణమే రామచందర్‌రావు, కార్యకర్తలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీనాయకులను అక్రమంగా అరెస్టు చేశారని ఆ పార్టీ ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. అరెస్టు చేసిన నాయకులు, కార్యకర్తలను విడుదల చేయాలన్నారు. చేయాల్సింది అరెస్టులు కాదు.. సమస్యల పరిష్కారమని చెప్పారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరిపించడం ఖాయమన్నారు. జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ శుక్రవారం సచివాలయం ముట్టడికి పిలుపునిచ్చింది. దీంతో పలువురు నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావును హైదరాబాద్‌కు వస్తుండగా అరెస్టు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నట్లు- కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న ఆయన్ని ఎందుకు అరెస్ట్ చేశారని ఈ సందర్భంగా పోలీసులను ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సైతం బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తుందని మండిపడ్డారు. బీజేపీ కార్యకర్తల అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పి పుచ్చుకోవాలనుకుంటుందంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరిగారు. అయినా బీజేపీ అంటే అంత భయమెందుకు అని రేవంత్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్దతిలో నిరసన చేస్తున్న బీజేపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడం సిగ్గుచేటు- అని అభివర్ణించారు. తక్షణమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అరెస్టయిన బీజేపీ కార్యకర్తలందరినీ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి సూచించారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్ట్

**మొయినాబాద్, ఆగస్టు 22:** బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును మొయినాబాద్ పోలీసులు అరెస్టు చేసి.. స్టేషన్‌కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని రాష్ట్ర సచివాలయం ముట్టడికి బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో చేవెళ్లలో ఇంటి ఇంటికి బీజేపీ కార్యక్రమాన్ని ముగించుకొని నగరానికి వెళ్తుండగా.. మార్గమధ్యంలోని హైదరాబాద్ బీజాపూర్ జాతీయ రహదారిపై మొయినాబాద్ పోలీసులు మండల పరిధిలో అరెస్టు చేశారు.





# యూరియా కొరత పేరిట చెప్పుల రాజకీయం

## కావాలనే రైతులను బజారుకీడుస్తున్నారు

## కేంద్రం నుంచి యూరియా సరఫరాలో కొంత ఆలస్యం

## మెదక్ ఎంపి రఘునందన్ రావు వెల్లడి

**సిద్దిపేట, ఆగస్ట్ 22 :** ఆపరేషన్ సిందూర్ వల్ల యూరియా రావడం ఆలస్యమైందని బీజేపీ సీనియర్ నేత, మెదక్ ఎంపీ ఎం. రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం సిద్దిపేటలో ఎంపీ రఘునందన్ రావు మీడియాతో మాట్లాడుతూ.. కొంత మంది కావాలని యూరియా కొరత పేరిట చెప్పులను లైన్‌లో పెట్టించి మరీ రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను వారం రోజుల్లో తెలంగాణకు తీసుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు. రైతులకు యూరియా ఇచ్చేది బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కాదని కేంద్ర ప్రభుత్వం మాత్రమే అని ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు గుర్తు చేశారు. రైతులందరికి సరిపడే యూరియాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. కొంత మంది యూరియాను కృత్రిమ కొరత సృష్టిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశించారు. రాజకీయ నాయకుల తప్పుడు ఆరోపణలను నమ్మవద్దని.. అలాగే ఆందోళన చెంద వద్దంటూ రైతులకు సూచించారు. ఇక ఫ్లెక్సీల కోసం దిగజారి రాజకీయం తాము చేయమని స్పష్టం చేశారు. ఇలాంటి తప్పుడు పనులు చేసే వారికి వచ్చే ఎన్నికల్లో డిపాజిట్ సైతం రాదని మెదక్ ఎంపీ రఘునందన్ రావు జోస్యం చెప్పారు. రాష్ట్రాల మధ్య వివక్ష చూపుతున్నారంటూ ప్రధాని మోదీపై కొంతమంది దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. రాష్ట్రాల్లో ఎవరు అధికారంలో ఉన్నా కేంద్ర ప్రభుత్వం సమ దృష్టితో.. సమన్యాయం చేస్తుందని తెలిపారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ భవనానికి రూ. 20 లక్షలు, అంగన్వాడీ కేంద్రానికి రూ. 10 లక్షలు నిధులను కేంద్రం విడుదల చేస్తుందని చెప్పారు. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్, దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాల్లో 26 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 8 కోట్లు- కేటాయించారని వివరించారు. కాంగ్రెస్ నాయకులు పనుల జాతర పేరిట కొబ్బరి కాయలు కొడుతున్నారంటూ ఎద్దేవా చేశారు. కేంద్రం ఇచ్చే నిధులను వారు ఎలా ఖర్చు చేస్తారని ప్రశ్నించారు. వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. మెదక్ జిల్లాలోని 27 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 2. 10 కోటలు నిధులు మంజూరు చేశామని వివరించారు. మెదక్ లోక్ సభ నియోజకవర్గ పరిధిలో 56 అంగన్వాడీ కేంద్రాలకు రూ. 4. 6 కోట్ల నిధులు కేంద్రం విడుదల చేసిందని గుర్తు చేశారు. పనుల జాతర పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించే పనుల్లో 75 శాతం నిధులు కేంద్రం ఇచ్చిందని.. మిగిలిన 25 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని ఎంపీ రఘునందన్ రావు తెలిపారు.

# చిమ్మ చీకట్లో విశ్వనగరం

## కాంగ్రెస్ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఆగస్ట్22:** విద్యుత్ సరఫరా గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వీధి లైట్లు వెలగని నగరం దేశంలో ఏదైనా ఉందంటే అది హైదరాబాదేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. చీకటి పడితే వీధిలైట్లు వెలగక దయనీయమైన పరిస్థితులు నెలకొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఎక్కడ ఉందో అక్కడే వెలుగులా అని విమర్శించారు. ప్రభుత్వం రియల్ హైదరాబాద్ వదిలేసి.. రియల్ ఎస్టేట్ హైదరాబాద్ చుట్టూ తిరుగుతోందని ధ్వజమెత్తారు. నాడు కేసీఆర్ విశ్వనగరం అన్నారు.. రేవంత్‌రెడ్డి అంతకన్నా మహా విశ్వనగరం అంటున్నారని ఎద్దేవా చేశారు. చిమ్మ చీకట్లు అలముకోవడం మహానగరమా? అని ప్రశ్నించారు. మౌలిక వసతుల్లేక నగర ప్రజలు అల్లాడుతున్నారని, ఎక్కడ చూసినా డ్రైనేజీ ఓవర్ ఎ÷-లో అవుతోందన్నారు. హౌస్ అరెస్టులు చేసేంత భయం ప్రభుత్వానికి ఎందుకని ప్రశ్నించారు. తమ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని, పార్టీ నేతలను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. అరెస్టులకు భయపడేది లేదని, అన్నింటికీ సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. బేషరతుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల డిమాండ్లపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

# సీపీఐ కార్యదర్శిగా కూనంనేని

## వరుసగా రెండోసారి ఎన్నిక



**హైదరాబాద్,ఆగస్ట్22:** సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మరోసారి ఎన్నికయ్యారు. గాజులరామారంలో జరిగిన సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల్లో ఆయన పేరును పార్టీ సీనియర్ నేత పల్లా వెంకట్‌రెడ్డి ప్రతిపాదించగా.. మరో నేత శంకర్ బలపరిచారు. కూనంనేని వరుసగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మూడేళ్లపాటు- ఆయన పదవిలో కొనసాగనున్నారు. కొత్తగూడెం పట్టణానికి చెందిన సాంబశివరావు పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించారు. విశాలాంధ్ర పత్రికలో జర్నలిస్టుగానూ పనిచేశారు. 1984లో కొత్తగూడెం పట్టణ సీపీఐ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1987లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా జరిగిన కొత్తగూడెం మండల పరిషత్ ఎన్నికల్లో ఘన విజయం సాధించి మండలాధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టారు. 2005లో ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. 1999, 2004 ఎన్నికల్లో సుజాతనగర్ శాసనసభ నియోజకవర్గం నుంచి పోటీ- చేసి ఓటమిపాలయ్యారు. 2009లో కొత్తగూడెం నుంచి పోటీ- చేసి.. అప్పటి మంత్రి వనమా వెంకటేశ్వరరావును ఓడించి శాసనసభలో అడుగుపెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను గుర్తించి ఖమ్మం జిల్లాలో 450 కి.మీ. పాదయాత్ర నిర్వహించారు. 2023 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించారు.



# కేసీఆర్ పాలనలో యూరియా కొరత లేదు

## ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లోకి సరఫరా

## అసమర్థ పాలనతో ఇప్పుడు అనేక సమస్యలు

## ప్రజలకు కూడా కెసిఆర్ పాలనంటే తెలిసింది

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ ఫైర్

**హైదరాబాద్,ఆగస్ట్22:** మాజీ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదని, ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ ఫైర్ అయ్యారు. కేసీఆర్ ముందుచూపు, పాలన అంటే ఏంటో జనాలకు ఇప్పుడు అర్థమైందని.. రైతును అరిగోస పెడుతున్న వారి పతనం ప్రారంభమైందన్నారు. నాడు కేసీఆర్ యూరియా కోసం ముందస్తు ప్రణాళికలు రూపొందించారన్నారు. వ్యవసాయ అధికారుల నుంచి రైల్వే శాఖ వరకు కేసీఆర్ స్వయంగా సమన్వయం చేశారని కేటీఆర్ చెప్పుకొచ్చారు. చిల్లర రాజకీయాలు చేసే అసమర్థుల వల్లే రైతులకు ఈ కష్టాలు వచ్చాయి. వందేళ్ల విజన్ ఉన్న కేసీఆర్‌కు, బూతులు మాట్లాడే వారికి తేడా ప్రజలకు అర్థమైంది. యూరియా కోసం ప్రత్యేకంగా గూడ్స్ ట్రెయిన్లు, లారీలు ఏర్పాటు- చేయించారు. గ్రామాల్లోనే యూరియా సరఫరా చేసేలా పకడ్బందీగా ఏర్పాట్లు- చేశారు. కేసీఆర్ పాలనలో తెలంగాణలో యూరియా కొరత ఎప్పుడూ రాలేదు. ఇప్పుడు పరిపాలన చేతకాని వారి వల్లనే ఈ దుస్థితి నెలకొంది' అని కేటీఆర్ ఫైర్ అయ్యారు. ఆగస్టు మొదటి వారం నుంచి వర్షాలు కురుస్తుండటంతో రైతులకు యూరియా ఆవశ్యకత ఏర్పడింది. వరి, పత్తి, కందులు, మొక్కజొన్న, మిర్చి, బంతి లాంటి పంటలకు యూరియా వేసే సమయం కాబట్టి రైతులు ఎగబడుతున్నారు. సహకార సంఘాలు, ప్రైవేటు- డీలర్ల వద్దకు పరుగులు తీస్తున్నారు. డిమాండుకు సరిపడా ఎరువులు లేకపోవడంతో.. దుకాణాల వద్ద రైతులు పడిగాపులు కాస్తున్నారు.కొన్నిచోట్ల రైతులు యూరియా కోసం వారం రోజులుగా పట్టాపాస్ పుస్తకాలు, చెప్పులు వరుసలో పెడుతున్నారు. ఇంకొందరైతే అక్కడే నిద్రిస్తున్నారని అన్నారు. కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు. ఈ పరిస్థితులపై కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించే వారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటు-కు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు-, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు.పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు.

# కమ్యూనిస్టు యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి కన్నుమూత



**హైదరాబాద్, ఆగస్టు 22:** కమ్యూనిస్టు ఉద్యమానికి దిక్సూచిగా.. పాలమూరు నుంచి జాతీయ స్థాయి కమ్యూనిస్టు నాయకుడిగా ఎదిగిన సురవరం సుధాకర్ రెడ్డి (83) అనారోగ్యంతో కన్నుమూశారు. వృద్ధాప్య సమస్యలతోపాటు అనారోగ్యానికి గురవడంతో ఆయన కొన్నాళ్లు చికిత్స పొందుతున్నారు. ఈ క్రమంలోనే పరిస్థితి విషమించి శుక్రవారం రాత్రి తుది శ్వాస విడిచారు. సురవరం సుధాకర్ రెడ్డి మృతికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతోపాటు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేంద్ర మంత్రులు అమిత్ షా, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు తదితరులు సంతాపం ప్రకటించారు.

### చికిత్స పొందుతూ..

అనారోగ్యానికి గురయిన సురవరం సుధాకర్ రెడ్డి అస్వస్థతతో హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చేరారు. చికిత్స పొందుతూనే శుక్రవారం రాత్రి కన్నుమూశారు. నాటి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కొండ్రావుపల్లిలో జన్మించిన ఆయన 1998, 2004 లోక్‌సభ ఎన్నికల్లో నల్లగొండ పార్లమెంటు స్థానం నుంచి ఎంపీగా ఎన్నికయ్యారు. 2012 నుంచి 2019 వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా కొనసాగారు. సురవరం సుధాకర్‌రెడ్డి మరణం కమ్యూనిజం లోకానికి తీరని లోటు.

### కేసీఆర్‌తో ఎంతో అనుబంధం

సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్ రెడ్డి మరణంపై బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. 'పీడిత వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితమంతా కృషి చేసిన తెలంగాణ మట్టి బిడ్డ సురవరం. కమ్యూనిస్టు ఉద్యమంలో అగ్రగామి పాత్ర పోషించి, మార్క్సిస్టు ప్రజా నాయకుడిగా గొప్ప పేరు సంపాదించుకున్నారు' అని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో వారితో తనకున్న అనుబంధాన్ని ఈ సందర్భంగా కేసీఆర్ స్మరించుకున్నారు. శోకసంతప్తులైన కుటుంబ సభ్యులకు కేసీఆర్ హృదయపూర్వక సానుభూతి తెలిపారు.

# కేసీఆర్‌కు స్వల్ప అనారోగ్యం?



**హైదరాబాద్, ఆగస్టు 22:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌స్వల్ప అనారోగ్యానికి గురైనట్లు విశ్వసనీయ సమాచారం. హరీశ్రావుతో పాటు పలువురు ముఖ్య నేతలు ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌కు వెళ్లి, ఆయనను పరామర్శించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై హైకోర్టులో విచారణ జరుగుతున్న నేపథ్యంలో ఆ అంశంపై వీరి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. గత నెలలో కేసీఆర్ అనారోగ్యంతో యశోద ఆస్పత్రిలో కొన్నిరోజులు చికిత్స పొందిన విషయం తెలిసిందే.

## సంపాదకీయం



# ప్రజాస్వామ్యంలో నిరంకుశం పనికిరాదు!

ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా భావించే భారతదేశంలో ఆరోగ్యకరమైన రాజకీయ వాతావరణం లేకుండా పోతోంది. అధికారం చేపట్టిన నేతలు నిరంకుశమనే విషసంస్కృతిని పెంచి పోషిస్తున్నారు. అన్ని వ్యవస్థలతో పాటు మీడియా పైనా నిరంకుశంగా వ్యవహరిస్తున్నారు. తాము కోరుకున్నది మీడియాలో రావాలన్న అహంకారంతో ఉన్నారు. లేకుంటే మాకు వ్యతిరేకంగా మీడియా కథనాలు రాస్తోందని అక్కసు వెళ్లగక్కుతున్నారు. అలాగే మీడియా సంస్థలపై కక్షసాధింపు చర్యలకు దిగుతున్నారు. మీడియా ప్రతినిధులను దరిదాపుల్లోకి రాకుండా చూస్తున్నారు. సొంత మీడియాలను ప్రోత్సహిస్తూ..డబ్బా కొట్టుకుంటున్నారు. అహంకారం పతన హేతవు... ఇది అందరికీ తెలుసు.. కానీ మోడీ, మమతా బెనర్జీ, కెసిఆర్,జగన్ వీరంతా అహంకార పాలకులుగా నిలిచిపోతారనడంలో సందేహం లేదు. మోడీ దేశానికి ఏమీచేయలేదని.. మోడీ అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నారని అధికారంలో ఉండగా కెసిఆర్ తరచూ మండిపడుతూ వచ్చారు. కానీ కెసిఆర్ అంతకు మించిన అహంకారి అని తెలంగాణలో ఎవరిని అడిగినా చెబుతారు. ఇప్పుడాయన కేవలం తను సృష్టించుకున్న ఏకాంతంలో గడుపుతున్నారు. ప్రజల్లో ఎక్కడా కానరావడం లేదు. ఆయన ఎవరినీ దరిచేరనీయరన్నది కూడా అంతే నిజం. అధికారంలో ఉండగా జనగ్ కూడా అదే తరహాలో ఐదేళ్లు అధికారం ఏలారు. జనాలను దూరంగా పెట్టారు. నిజానికి ప్రజాస్వామ్యంలో అహంకారం, నిరంకుశం పనికిరాదు. మోడీ గురించి విమర్శలు చేస్తున్న ఇండియా కూటమి నేతలు తమగతాన్ని కూడా గుర్తు చేసుకుంటే మంచిది. తమవైపు కూడా జనం చూస్తారని గుర్తించాలి. ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు..వారిచ్చే ఓటుతో నిరంకుశంగా కాకుండా.. ప్రజాస్వామ్య యుతంగా పాలన సాగించాలి. ఓట్లేసుకోవడం ఎలాగో తెలుసుకుని రాజ్యమేలుతున్న మన రాజకీయ నేతలు అధికారంలోకి రాగానే ప్రజాస్వామ్య విలువలను తుంగలో తొక్కేస్తున్నారు. ప్రజలను పురుగుల్లా చూస్తున్నారు. పోలీసులను తమ గుప్పిట్లో పెట్టుకుని పాలన చేస్తున్నారు. ప్రజల చెంతకు రావడం, వారి గురించి తెలుసుకోవడం అన్నది మరచి పోయారు. ఇలా జరుగుతుందని రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ మహాశయుడు ఆనాడు ఊహించి ఉండరు. లేకుంటే ఎక్కడో ఒక దగ్గర చెక్ పాయింట్ పెట్టేవారు. ప్రజలకు చేరువగా ఉండాల్సిన నేతలు ప్రస్తుతం గిరిగీసుకుని తమ బంగళాలు దాటి రావడం లేదు. ప్రజల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదు. ఆందోళనలు చేస్తున్నా పట్టించుకోవడం లేదు. దేశంలో మిగతా నేతల సంగతెలా ఉన్నా... మోడీ, కెసిఆర్, జగన్‌లు అహంకారంలో తారాస్థాయికి చేరుకున్నారు. నిరంకుశంలో హిట్లర్, మోస్సోలీలను మించారు. మోడీని ప్రశ్నించే ముందు ఈ విషయాలను తమకు తాముగా ప్రశ్నించుకుంటే బాగుండేది. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్‌కు ముందు సిఎంలుగా పనిచేసిన వారెవరూ ఎవరు కూడా ఇంత నిరంకుశంగా లేరు. దివంగత ప్రజాయుద్ధనౌక గద్దర్, కోదండరామ్ తదితర తెలంగాణ ఉద్యమకారులను కూడా కెసిఆర్ దూరం పెట్టిన విషయాన్ని జనం చూశారు. ఉమ్మడి ఎపిలో చెన్నారెడ్డి లాంటి నేత కూడా ఇంత నిరంకుశంగా పాలించ లేదు. దివంగత వైఎస్ కూడా ఎప్పుడూ ప్రజల్లో ఉండేవారు. ఇప్పుడు విభజన తరవాత అటు కెసిఆర్, ఇటు జగన్ పాలనా పగ్గాలు చేపట్టాక నిరంకుశంగా వ్యవహరించడంతో పాటు ఎదుటి పార్టీలను, వ్యక్తులను గంజిలో ఈగ తీసినట్లుగా వ్యవహరించారు. రాష్ట్రాలను అప్పులకుప్పగా తయారు చేశారు. అందుకే జనం వారిని కూడా నిరంకుశంగానే దూరం పెట్టారు. ప్రజాసంక్షేమం పేరుతో డబ్బుల పందేరంతో ఖాజానాను ఊడ్చేస్తున్న నాయకులు ఎప్పటికైనా జవాబుదారీగా ఉండాల్సిందే. అధికారంలో ఉన్న వారు నిజంగా మంచి పనులు చేస్తే ప్రజలు వారిని దూరం పెట్టరు. ప్రజలు నానా అవస్థలు పడుతున్నా వాటిపై పట్టింపు లేకుండా పాలన సాగిస్తున్నారు. ఇక బిజెపి విషయానికి వస్తే..అన్ని రాష్ట్రాల్లో పాగా వేయాలన్న సంకల్పం ఉంటే మంచిదే. అందుకు మంచి పనులు చేస్తే చాలు. ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించి, జిఎస్టీ వాయింపులు లేకుండా చేసి, ధరలను అదుపులో పెట్టగలిగితే ప్రజలే నేరుగా వచ్చి ఓటేసి బిజెపిని అక్కున చేర్చుకుం టారు. అలా జరగడం లేదు కనుకనే హిమాచల్, కర్నాటకలో దెబ్బకొట్టారు. ఈ క్రమంలో మోడీ కూడా ఆత్మపరిశీలన చేసుకోవాలి. తమ పాలన అంతా బ్రహ్మాండంగా ఉందన్న అహంకారంలో ప్రధాని మోడీ ఉన్నారు. ఎంతో గొప్ప పాలన అందిస్తున్నామని చాటుకుంటున్నారు. త్వరలోనే రెండు రాష్ట్రాలలో జరుగ బోయే అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కోవాల్సి ఉంది. ఈ ఎన్నికలకు ముందు అయినా బిజెపిని ప్రజలకు చేరువ చేసేలా మోడీ ప్రజలకు చేరువ కావాలి. ప్రజాస్వా మ్యాన్ని, హక్కులను, న్యాయాన్ని ప్రభుత్వాన్ని, వ్యవస్థలను కాపాడుకోవాల్సి ఉంది. పాలకులు ఇది గమనించి తమపనితీరును మెరుగు పర్చుకుంటే మంచిది. అలాకాకుండా నాయకలు తమ అహంకాన్ని వీడక పోతే కాలగర్భంలో కలసిపోక తప్పదు. ప్రజలతో మంచి అనిపించుకునేలా నిర్ణయాలు తీసుకోవాలి. కేంద్రంలో అయినా రాష్ట్రాల్లో అయినా పాలకులు నిజాయితీగా సాగాలి. ప్రజలకు మేలు చేసే నిర్ణయాలు తీసుకోవాలి.




# పార్లమెంట్ వద్ద భద్రతా వైఫల్యం

- భద్రతా సిబ్బంది కళ్లుగప్పి గోడదూకిన అగంతకుడు
- వెంటనే అప్రమత్తం అయిన పట్టుకున్న సిబ్బంది



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 22:** పార్లమెంట్‌లోని భద్రతా సిబ్బంది వైఫల్యం మరోసారి బహిర్గతమైంది.ఓ ఆగంతకుడు గోడ దూకి పార్లమెంట్ భవనంలోకి చొరబడ్డాడు. భద్రతా సిబ్బంది వెంటనే అప్రమత్తమై.. అతడిని అదుపులోకి తీసుకుంది. శుక్రవారం ఉదయం ఒక వ్యక్తి రైలు భవనం వైపునున్న చెట్టు ఎక్కి.. కొత్త పార్లమెంట్ భవనంలోని గరుడ గేట్ వద్ద కిందకి దూకి పార్లమెంట్ భవనంలోకి ప్రవేశించాడు. ఈ విషయాన్ని అక్కడే ఉన్న భద్రతా సిబ్బంది చూసి.. అతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అతడిని పార్లమెంట్ భద్రతా సిబ్బంది కార్యాలయానికి తరలించి.. విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షా కాల సమావేశాలు ముగిసిన ఒక రోజు తర్వాత ఈ సంఘటన చోటు చేసుకోవడం గమనార్హం. ఈ సమావేశాలు ఆగస్టు 21వ తేదీన ముగిసిన సంగతి తెలిసిందే. గత ఏడాది సైతం ఈ తరహా ఘటన చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. 20 ఏళ్ల వయస్సు ఉన్న వ్యక్తి పార్లమెంట్ గోడ దూకి అనెక్స్ భవనం ఆవరణలోకి ప్రవేశించాడు. షార్ట్స్, టీ షర్ట్ ధరించిన ఆ యువకుడిని సీఐఎస్‌ఎఫ్ సిబ్బంది పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయిన సంగతి తెలిసిందే. అతడు ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీష్‌గా గుర్తించారు. అతడి వద్ద ఎటువంటి ఆయుధాలు లభ్యం కాలేదు. అయితే అతడి మానసిక పరిస్థితి సరిగ్గా లేదని పోలీసులు తెలిపారు. ఇక రెండేళ్ల క్రితం పార్లమెంట్ శీతాకాల స మావేశాలు జరుగుతున్న వేళ.. లోక్‌సభలో పబ్లిక్ గ్యాల రీలో కూర్చొన్న ఇద్దరు యువకులు ఆ తర్వాత సభలో దూకి సభ్యులను భయభ్రాంతులకు గురి చేశారు. లోక్ సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. ఈ ఘటన పార్లమెంట్‌లోని భద్రతా వైఫల్యాన్ని బయటపెట్టింది. అనంతరం పార్లమెంట్ భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. 2001, డిసెంబర్ 13వ తేదీ పార్లమెంట్‌పై ఉగ్రవాదులు దాడికి యత్నించారు. ఈ అంశంపై చర్చ జరుగుతున్న రోజే.. ఈ ఆగంతకులు సభలోకి ప్రవేశించి గందరగోళం సృష్టించడం గమనార్హం. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

# అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదు

**దీనిపై చట్టం తీసుకుని వస్తే వ్యతిరేకిస్తే ఎలా**

**బీహార్ పర్యటనలో ప్రధాని మోడీ వెల్లడి**




**పాట్నా, ఆగస్ట్ 22:** అవినీతి వ్యతిరేక పోరాటం ఆగదని, దీనిని సమర్థించే నేతలకు ప్రజలే బుద్ధి చెబుతారని ప్రధాని మోడీ అన్నారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నప్పుడు.. జైలు శిక్ష అనుభవించిన ఒక ముఖ్యమంత్రి, ప్రధాన మంత్రి తమ స్థానం నుంచి దిగిపోకుండా ఎలా ఉంటారని మోదీ ప్రశ్నించారు. తప్పు చేస్తే సీఎం, ప్రధానినైనా తొలగించే బిల్లును విపక్షాలు వ్యతిరేకిస్తుండటంపై ప్రధాని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్ నేతలు ఉంటే జైల్లో.. లేకపోతే బెయిల్‌పై ఉన్నారని ఎద్దేవా చేశారు. అందుకే అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ప్రవేశపెడుతున్న బిల్లును వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. బిహార్‌లోని గయాజీలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. కొంతకాలం క్రితం కొందరు నేతలు జైళ్ల నుంచి ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఆదేశాలు ఇవ్వడం మనం చూశాం. అవినీతికి పాల్పడే నేతలే పరిపాలన చేస్తే.. ఇక దేశంలో అవినీతిని ఎలా తొలగించగలుగుతాం అని మోదీ ప్రశ్నించారు. ఇకపై క్రిమినల్ నేతలకు అటువంటి అవకాశం ఇవ్వబోమని అన్నారు. అవినీతికి వ్యతిరేకంగా పోరాడడానికి ఎన్డీఏ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టానికి ఎవరూ అతీతులు కారని.. ప్రధాని కూడా దీని పరిధిలోకి వస్తారని పేర్కొన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వం-ుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. తీవ్ర నేరారోపణకు గురై అరెస్టయినప్పుడు కేంద్ర మంత్రిని, రాష్ట్ర లేదా కేంద్రపాలిత ప్రాంత ముఖ్యమంత్రిని, రాష్ట్ర మంత్రిని పదవి నుంచి తొలగించేందుకు ఈ బిల్లు అనుమతిస్తుంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# కేజ్రీవాల జైలులో ఉంటూ ప్రభుత్వాన్ని నడిపారు

**రేపు ఎవరైనా ఇలాగే చేస్తే ఎలా ? ● అవినీతి కేసుల్లో సమస్య రాకుండా చట్టం**

**విపక్షాల అభ్యర్థి సుదర్శన్ రెడ్డి వామపక్షవాది ● హోంమంత్రి అమిత్ షా**



**తిరువనంతపురం, ఆగస్ట్ 22:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును తీసుకు రావడాన్ని హోంమంత్రి అమిత్ షా సమర్థించారు. అవినీతి తదితర ఆరోపణల్లో జైలుకు వెళ్లినా పదవులు పట్టుకుని వేళ్లాడడం వల్లనే ఈ బిల్లు ఆవశ్యకత ఏర్పడిందని అన్నారు. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్య్రం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టయిన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ- పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు. కొచ్చిలో శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో కేంద్ర మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన తన ప్రసంగంలో కాంగ్రెస్ పార్టీని, ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర ఆరోపణలు చేశారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఉంటూ సుదర్శన్ రెడ్డి వామపక్ష తీవ్రవాదానికి అనుకూలంగా తీర్పులు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ పార్టీ వామపక్షాల ఒత్తిడితో సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసిందన్నారు. ఆయన అభ్యర్థిగా ఎంపిక చేయడంతో కేరళలో కాంగ్రెస్ విజయానికి మిగిలి ఉన్న అవకాశం కూడా చేజారిపోయిందని విమర్శించారు. వామపక్ష తీవ్రవాదానికి సహాయం చేయడానికి సల్వా జుడుం లాంటి వారికి వ్యతిరేకంగా తీర్పులు ఇచ్చిన వ్యక్తి ప్రతిపక్షాల ఉపరాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి అని అన్నారు. ఆ రోజు ఆయన అలాంటి నిర్ణయం తీసుకోకపోతే 2020 నాటికి వామపక్ష తీవ్రవాదం అంతమై ఉండేదని పేర్కొన్నారు.

# వీధికుక్కల బెడదపై సుప్రీం కీలక ఆదేశాలు

**బబహిరంగ ప్రదేశాల్లో ఆహారం నిషేధం**

**నిర్దేశిత స్థలాల్లోనే ఆహార ఏర్పాట్లు**

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 22:** వీధి కుక్కల బెడదకు సంబంధించి సుప్రీంకోర్టు శుక్రవారం కీలక ఆదేశాలు వెలువరించింది. వీధులు లేదా బహిరంగ ప్రదేశాల్లో వీటికి ఆహారం అందించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేసింది. వీధి కుక్కలకు నిర్దేశిత ప్రాంతాల్లోనే ఆహారం అందించాలని, ఇందుకోసం అధికారులు ప్రతి వార్డులో ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేయాలని పేర్కొంది. ఆ ప్రాంతాల్లో మాత్రమే ఆహారం అందించాలని సూచిస్తూ నోటీసు బోర్డులు ఏర్పాటు-చేయాలని వెల్లడించింది. దీనిని ధిక్కరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించింది. వీధి కుక్కల బెడదను తగ్గించే క్రమంలో సుప్రీం ఈ ఆదేశాలు ఇచ్చింది. ఎట్టి పరిస్థితుల్లోనూ వీధుల్లో కుక్కలకు ఆహారం ఇవ్వకూడదని, ఈ ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. నియంత్రణ లేకుండా ఆహారం ఇవ్వడం వల్ల అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుంటున్నాయని వచ్చిన నివేదికలను పరిగణనలోకి తీసుకొని ఈ ఆదేశాలు జారీచేస్తున్నట్లు చెప్పింది. సామాన్య పౌరులు వీధుల్లో నడిచేటప్పుడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇటువంటి పద్ధతికి స్వస్తి పలకాలని అభిప్రాయపడింది. దిల్లీ ఎన్‌సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తరలించాలంటూ ఆగస్టు 11న సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. వీటి దాడులు పెరిగిపోవడంపై ఆందోళన వ్యక్తంచేసిన ద్విసభ్య ధర్మాసనం దిల్లీలో అవి ఎక్కడా కనిపించడానికి వీల్లేదని, వీటిని షెల్టర్లకు తరలించాలని తీర్పు చెప్పింది. ఈ ఆదేశాలపై తీవ్ర అభ్యంతరాలు, నిరసనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్‌వి అంజరియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారించింది. ఈసందర్భంగా రేబిస్ లక్షణాలు లేదా విపరీత ప్రవర్తన కలిగిన కుక్కలు మినహా ఇప్పటివరకు షెల్టర్లకు తరలించిన వాటిని విడుదల చేయాలని ఆదేశించింది. వ్యాక్సినేషన్, స్టెరిలైజేషన్ చేసిన తర్వాత వాటిని ఎక్కడ నుంచి తీసుకొచ్చారో అక్కడే విడిచిపెట్టాలని పేర్కొంది. ఇందుకు సంబంధించి ఆగస్టు 11న ఇచ్చిన తీర్పును సవరించిన న్యాయస్థానం.. తదుపరి విచారణ ఎనిమిది వారాలకు వాయిదా వేసింది.



# సమస్య వస్తే స్పందించడం కాదు.. ముందు జాగ్రత్తలు అవసరం

మొదటి పేజీ తరువాయి

ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికార యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి...తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు.

**ఎరువుల కొరత లేకుండా చర్యలు**

రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు.

కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

## సాస్కి కింద అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించండి

**కేంద్ర ఆర్థిక మంత్రిని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



**న్యూఢిల్లీ:** ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థిక మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం (సాస్కి) పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి.. ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

## ఎన్డీఏలో ఉంటూ ఇతరులకు ఎలా మద్దతు ఇస్తాం

**రాధాకృష్ణన్ ను కలిసి అభినందించిన చంద్రబాబు**



**న్యూఢిల్లీ :** దేశం గౌరవించదగిన వ్యక్తి ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ అని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. దిల్లీలో శుక్రవారం సీఎం ఆయన్ను కలిసి అభినందించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు సీపీ రాధాకృష్ణన్‌ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేశాయి. ఆయనకు మా మద్దతు ఉంటుందని చెబుతూ అభినందనలు తెలిపాను. దేశానికి, ఉపరాష్ట్రపతి పదవికి సీపీ రాధాకృష్ణన్ గౌరవం తీసుకొస్తారు. ఎన్నికల ముందు నుంచి ఎన్డీయేలో తెదేపా ఉంది. ఆ అభ్యర్థికే మా మద్దతు ఉంటుంది. తెలుగువాడు అన్నప్పుడు గెలిచే అవకాశం ఉంటేనే అభ్యర్థిని పెట్టాలి. గెలిచే అవకాశం లేకపోయినా అభ్యర్థిని పెట్టి ఇండియా కూటమి రాజకీయం చేస్తోంది. ఎన్డీయేలో ఉన్నప్పుడు ప్రతిపక్ష అభ్యర్థికి ఎలా మద్దతు ఇస్తాం?అని చంద్రబాబు అన్నారు. కూటమికి కట్టుబడి వెళతామని అన్నారు. ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్‌ను గెలిపిస్తామని అన్నారు. చంద్రబాబు వెంట తెలుగు పార్టీకి చెందిన మంత్రులు, ఎంపిలు ఉన్నారు.

## అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం

**మానుకోకుంటే ప్రజలే ఛీ కొడతారు: నారాయణ**

**అమరావతి :** అమరావతిపై వైకాపా నేతలు దుష్ప్రచారం మానుకోవాలని మంత్రి నారాయణ సూచించారు. లేకుంటే ప్రజలు ఛీత్కరించుకుంటారని అన్నారు. కొండవీటి వాగు వద్ద సమస్య ఏంటో తెలుసుకోకుండా దుష్ప్రచారం చేశారని మంత్రి నారాయణ మండిపడ్డారు. రాజధానిలో నీరుకొండ వద్ద కొండవీటి వాగును శుక్రవారం ఆయన పరిశీలించారు. వెస్ట్ బైపాస్ బ్రిడ్జి కింద వాగు.. ప్రవాహానికి 25 అడుగుల లోతులో ఉండాలని అయితే, పూర్తిగా మట్టితో నిండిపోవడంతో నీళ్లు వెనక్కి వచ్చాయని చెప్పారు. అధికారులు స్పందించి రోడ్డుకు గండికొట్టి నీటిని బయటకు పంపించారని చెప్పారు. నిజాలు తెలుసుకోకుండా పనిగట్టుకొని దుష్ప్రచారం చేయడం సరికాదు. అమరావతిలో ఎంత వరద వచ్చినా ఇబ్బంది లేకుండా నెదర్లాండ్స్ వాళ్లు డిజైన్ చేశారు. రాజధాని పనులు జరుగుతుండటంతో ఇలా జరిగింది. ఒక కంపెనీ వాళ్లు తమ ఆఫీసుకు వెళ్లేందుకు వాగుమీద రోడ్డు వేసేశారు. వర్షాలకు ముందు మట్టి తొలగించి ఉంటే సమస్య ఉండేది కాదు. రోడ్డుకు గండి పెట్టిన 24 గంటల్లోనే మొత్తం నీళ్లు వెళ్లిపోయాయి. అమరావతిని ఆపాలని చూస్తే ప్రజలే ఛీ కొడతారని నారాయణ అన్నారు.

## ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

**దిగువకు నీటిని విడుదల చేసిన అధికారులు**

**రాజమహేంద్రవరం :** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం ప్రమాదకర స్థాయిలో ఉంది. తెల్లవారుజామున అధికారులు రెండో నెంబరు ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. దీంతో పరివాహక ప్రజలను అప్రమత్తం చేశారు. స్కూళ్లకు కూడా పలు ప్రాంతాల్లో సెలవులు ఇచ్చారు. సముద్రంలోకి 13 లక్షల క్యూసెక్కుల వరద నీరు విడుదల చేస్తున్నట్లు- హెడ్ వర్క్స్ ఈఈ జి. శ్రీనివాసరావు వెల్లడించారు.

## పిఠాపురంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు

**మహిళలకు చీరెలు పంపిణీ చేసిన నాగబాబు సతీమణి**

**కాకినాడ :** పిఠాపురం శ్రీ ఉమా కుక్కుటేశ్వర స్వామి దేవస్థానంలో జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. పాదగయ పుణ్యక్షేత్రానికి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పూజల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 10,000 మంది మహిళలకు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చీరలు పంపారు. పూజా కార్యక్రమం అనంతరం మహిళలకు చీర, కుంకుమ కిట్లను పంపిణీ చేశారు.జనసేన ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. ఈ పూజల్లో ఎమ్మెల్సీ నాగబాబు సతీమణి పద్మజ పాల్గొని వ్రతమాచరించారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పంపించిన చీరలు, పసుపు, కుంకుమ కిట్లను ఆమె పంపిణీ చేశారు.



## ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డులు



**25 నుంచి నాలుగు విడతల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ**

**ఆయా రేషన్ షాపుల దుకాణాల వద్ద అందజేత**

**నమూనా స్మార్ట్ రేషన్ కార్డులు విడుదల**

**వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల**

**విజయవాడ:** ప్రజలకు సంక్షేమంతో పాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఈ నెల 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నా మన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామ న్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్డ్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాల యాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు. 6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్లకు అప్రూవల్ ఇచ్చామని, కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు. రేషన్ డెలివరీలో సర్వీసు పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ చిహ్నంతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ ఫ్రీ నంబర్ 1967 కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. రెండు నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డుల కసరత్తు చేశామన్నారు. చివరి మైలులో ఉన్న వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్సుల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేస్ బులిటీ సులువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 మందికి రేషన్ ను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఈ 25 నుంచి 9 జిల్లాల నుంచి ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు. మొదటి విడత విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా 9 జిల్లాల్లో, రెండో విడత 30వ తేదీ నుంచి 4 జిల్లాలు చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు, మూడో విడత వచ్చే నెల 6వ తేదీ నుంచి 5 జిల్లాలు అనంతపురం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, నాలుగో విడత 15వ తేదీ నుంచి 8 జిల్లాలు బాపట్ల, పలనాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టనున్నారన్నారు. గ్రామ, వార్డు స్థాయిలో యాప్ ఏర్పాటు చేసామని అంతేకాకుండా డాష్ బోర్డు ద్వారా స్మార్ట్ కార్డు వివరాలు కూడా చూడొచ్చన్నారు. వలస వెళ్లిన వారు నమోదు చేసుకున్న రేషన్ షాపు వద్దనే స్మార్ట్ కార్డు తీసుకోవాలని, ఇప్పటికే రేషన్ ను ఎక్కడైనా తీసుకునే విధంగా పోర్టబులిటీ చేయడం జరిగిందన్నారు. నాలుగు విడతల్లో పంపిణీ చేసేవిధంగా ప్లాన్ చేయడం జరిగిందని, ఏవిధమైన ఆలస్యం లేకుండా పంపిణీకి చర్యలు చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

## బీజేపీకి బీ టీమ్‌గా వైసీపీ

మొదటి పేజీ తరువాయి

కూడా నరేంద్ర మోడీ పక్షమే తేలిందని ఎద్దేవా చేశారు. అవినీతి కేసులకు భయపడి బిజెపికి వైసిపి మళ్లీ దాసోహం అంటోందని మండిపడ్డారు. ఓటు- చోరితో రాజ్యాంగం ఖూనీ అయ్యేది వైసిపికి కనిపించడం లేదా? అని విమర్శించారు. ఒక తెలుగు బిడ్డ, న్యాయ నిపుణుడు సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెడితే మద్దతు ఇవ్వలేరా?, తెలుగు ప్రజలకు చేసిన ద్రోహం కాకపోతే మరేంటో వైసిపి చెప్పాలని షర్మిల నిలదీశారు.

## సూపర్ సిక్స్ అంటూ ప్రచారార్భాటం

**నెల్లూరు :** కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని గాలికి వదిలేసిందని వైసీపీ నేత, మాజీమంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు సెట్టింగులు వేయించుకుని మాటలు చెప్పటం తప్ప రైతులకు చేసిందేమీ లేదన్నారు. చంద్రబాబుకు పక్కవాళ్ళ పథకాలు కాపీ కొట్టటం తప్ప కొత్త పథకాలు ఇవ్వటం తెలియదని కాకాణి గోవర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అంటూ పచ్చి అబద్ధాలు చెబుతున్న చంద్రబాబు.. గత ప్రభుత్వ హయాంలో రైతుల కోసం ప్రణాళికాబద్ధంగా పని చేసిన జగన్.. లాభనష్టాలు బేరీజు వేసుకోకుండా రైతుల కోసం ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు- చేశాం.. రైతులకు అనేక అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు మాపై తప్పుడు ప్రచారం చేశారని పేర్కొన్నారు. రైతు వేషం వేసి ఒక సెట్టింగ్ క్రియేట్ చేసి మాట్లాడటం.. నాలుగు అబద్ధాలు చెప్పి రావటం తప్ప, ఇంకా ఏం చేయడం లేదన్నారు. తన లాభం తప్ప రైతులను చంద్రబాబు పట్టించుకోడు అని వైసీపీ నేత కాకాణి విమర్శించారు. రాష్ట్రంలో అసలు వ్యవసాయ శాఖ పని చేస్తుందా?.. ఒక్క పంటకు కూడా గిట్టుబాటు- ధరలు లేవు.. అతివృష్టి, అనావృష్టితో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.. పంటలు దెబ్బతిన్న చోట్ల కనీసం సమీక్షలు కూడా నిర్వహించటం లేదు.. అన్నదాతల గురించి ఆలోచించని దుర్మార్గమైన ప్రభుత్వం అని పేరు తెచ్చుకున్నారు.. చంద్రబాబు ప్రభుత్వంలో దోచుకోవడానికి మాత్రమే కూటమి నేతలు ఉన్నారు.. యూరియా పక్కదారి పడుతుందని వాళ్ల పత్రికల్లోనే వార్తలు రాశారని కాకాణి గుర్తు చేశారు. ఇక, బూస్టర్ డోస్ యూరియా రైతులకు అందకపోతే పంటలు కూడా పూర్తిగా దెబ్బతినే అవకాశం ఉందని కాకాణి అన్నారు. బ్లాక్ మార్కెట్ లో బస్తాకు 200 రూపాయలకు పైగా వసూలు చేస్తున్నారు.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఆర్బీకే లా ద్వారా రైతులను అండగా ఉన్నాం.. రైతులు యూరియా విషయంలో ఏమీ చేయలేక వ్యాపారులను ఆశ్రయించాల్సి వస్తుంది.. యూరియా మొత్తం ముడుపులు తీసుకుని ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టి రైతులను ముంచారని ఆరోపించారు. ఇవాళ రైతులు యూరియా దొరక్క ఎండనక, వాననకా యూరియా కోసం పడిగాపులు కాయాల్సి వస్తుంది.. ఎరువుల సమృద్ధిగా ఉన్నాయని ఒకసారి చెప్తారు.. మరోసారి కొరత ఉందని ఒప్పుకుంటారు.. మీరు అసలు ఎరువులు ఏ హోల్ సేలర్ ఇచ్చారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. రైతుల్ని వ్యాపారులు దోచుకుంటుంటే మీరు తీసుకున్న చర్యలు ఏవి? అని గోవర్ధన్ రెడ్డి ప్రశ్నించారు.

## మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి -సోమేశ్వర్ రావు



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:**పర్వతగిరి మండల కేంద్రానికీ చెందిన" పుల్లూరి యాదగిరి "గారు మరణించగా వారి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. వీరితో మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు , మండల పార్టీ ఉపఅధ్యక్షులు చింతల శ్రీనివాస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు మండల నాయకులు చీదురు తిరుపతి,కొండ వెంకటేశ్వర్లు,చిన్నపెల్లి దేవేందర్,ఇజ్జగిరి సాంబరాజు, బోట్ల శ్రీకాంత్, యూత్ సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు...

## మాజీ ఆర్థిక శాఖ మంత్రిలు ఈటల రాజేందర్‌ని మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలవడం జరిగింది.



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో నూతనంగా నిర్మించబోయే శ్రీ పెద్దమ్మ తల్లి మరియు గంగమ్మ తల్లుల ఆలయ నిర్మాణం కొరకు తెలంగాణ రాష్ట్ర తొలి మాజీ ఆర్థిక శాఖ మంత్రిలు మరియు మల్కాజిగిరి MP ఈటల రాజేందర్ ముదిరాజ్ గారు తమవంతు సహాయం కోసం మర్యాదపూర్వకంగా తన నివాసంలో కలవడం జరిగింది. తన వంతు సహాయంగా గుడినిర్మాణం కోసం మెటీరియల్ హామీఇచ్చారు. కులం సంఘాలు ఐక్యతోటి ముందు సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కల్లెడ ముదిరాజ్ సంఘ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు వారిని వారి కుటుంబ సభ్యులను ఆ తల్లులు ఎల్లవేళలా చల్లగా చూడాలని కోరుకుంటున్నాం ధన్యవాదాలుశ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి లికల్లెడ గుడి నూతన నిర్మాణం జరుగుతున్నది కావున అమ్మవారి భక్తులందరూ ఇట్టి మహామూర్తమైన దైవ కార్యంములో దాతలు తమ వంతు విరాళం ఇచ్చి శ్రీ శ్రీ శ్రీ పెద్దమ్మతల్లి కృపాకటాక్షములు పాత్రలు కాగలరు గమనిక::: భక్తులు తమ విరాళం అందించిన వారి పేర్లను శిలా పలకపై చెక్కించి అచ్చుశీదిర నిలిచిపోయేలా ఆలయ ప్రగంణంలో చూపబడును ,

## కోటక్ జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2025 - క్వార్టర్ ఫైనల్స్‌లో భారత ఆటగాళ్ల ఆధిపత్యం




**హైదరాబాద్, క్రీడా ప్రతినిధి, ఆగస్టు 22:** హైదరాబాద్ పుల్లెల గోపీచంద్ అకాడమీలో జరుగుతున్న కోటక్ (ఇండియా) జూనియర్ ఇంటర్నేషనల్ సిరీస్ 2025లో శుక్రవారం జరిగిన U-19 క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లులో భారత ఆటగాళ్లు మెరుపులు మెరిపించారు.

పురుషుల సింగిల్స్:టాప్ సీడ్ రౌనక్ చౌహాన్, అన్ష్ నేగి, టంకారా గ్నాన దత్తు తళశిల, ధ్యాన్ సంతోష్లు గట్టి పోరాటంలో విజయాలు సాధించి సెమీలకు చేరుకున్నారు.

మహిళల సింగిల్స్:తన్వి పత్రి, శ్రేయాన్షి వలిశెట్టి (3), తన్వి రెడ్డి అండ్లూరి (8), ఐక్య శెట్టి గెలుపొందారు.

పురుషుల డబుల్స్:భవ్య ఛాబ్రా / లాల్‌రంసంగ (8), అమన్ అనీష్ / ఆతిష్ శ్రీనివాస్, నిరంజన్ నందకుమార్ / యుధాజిత్ రెడ్డి, విష్ణు కోడే / మిథిలేష్ కృష్ణన్ జంటలు సెమీల్లోకి దూసుకెళ్లాయి.

మహిళల డబుల్స్:అనన్య అరుణ / అంజనా మణికందన్, ఆడితి / వృద్ధి, లాల్‌రెంపుయి / జెనిత్ అబిగైల్, కీర్తి మంచల / వర్ణ ప్రబు ఆనంద్ (2) విజేతలుగా నిలిచారు.

మిక్స్డ్ డబుల్స్:కరామత్ ఉల్ హక్ / దీపికా, మిథిలేష్ / వర్ణ, రిషవ్ / గుంజన్, వంశ్ దేవ్ / శ్రావణి జంటలు విజయాలను నమోదు చేశారు. మొత్తం క్వార్టర్ ఫైనల్స్‌లో భారత క్రీడాకారులే ఆధిపత్యం చాటగా, రాబోయే సెమీ ఫైనల్స్ మరింత రసవత్తరంగా ఉండనున్నాయి.

# జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా నిర్దిష్ట అభివృద్ధి శూన్యమే

**బి బిజెపి రాష్ట్ర నాయకులు మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి**

**( సమయం ఇంటర్వ్యూలో )**



**ఖమ్మం , ఆగస్టు 22 : ( సమయం న్యూస్ ) :**ఉమ్మడి ఖమ్మం జిల్లాకు సంబంధించి ఒక ఖమ్మం జిల్లాలోనే ముగ్గురు రాష్ట్ర మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ నిర్దిష్టమైన అభివృద్ధి శూన్యంగా ఉందని బిజెపి రాష్ట్ర నాయకులు , దక్షిణ భారత సికింద్రాబాద్ డివిజన్ రైల్వే బోర్డు మాజీ మెంబర్ మట్టా దుర్గా ప్రసాద్ రెడ్డి ఆరోపించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమయం ప్రతినిధి యం డి. షఫీ యు జమ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో .... అనేక అంశాలపై స్పందిస్తూ మాట్లాడారు. ముగ్గురు మంత్రులకు అన్ని వర్గాల ప్రజలు ఆదరించి , గెలిపించారని , కాంగ్రెస్ పార్టీ , ప్రభుత్వం కూడా ముగ్గురికి మంచి ప్రాధాన్యత ఇచ్చిందని , ఇంతటి మంచి అవకాశం ఉన్న సమయంలో శాశ్వతమైన ఒక నిర్దిష్టమైన అభివృద్ధి చేపట్టక్క పోవటం విచారకరమన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంగా ప్రభుత్వపరంగా ఏదైనా ఒక పరిశ్రమను ముగ్గురు మంత్రులు కలిసి , స్థాపిస్తే , తెస్తే ... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అనేకమందికి ఉపాధి లభించే మార్గంగా ఉపయోగపడుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ పాలనలో నిత్యం జరిగే శంకుస్థాపనలు , ప్రారంభోత్సవాలను చూపించి , ఇదే అభివృద్ధి అనే చందంగా ప్రచార ఆర్భాటాలు గాలి బుడగల వంటి వని అభివర్ణించారు. శాశ్వత ,నిర్దిష్ట ,ప్రణాళిక బద్ద భవిష్య తరాలకు కూడా పనికి వచ్చే , ఉపాధి కల్పించే పనులే నిజమైన అభివృద్ధి పనులని స్పష్టం చేశారు. కాబట్టి జిల్లాలోని ముగ్గురు మంత్రులు కలిసి ఇలాంటి అభివృద్ధి కర పనులను చేపట్టాలని సూచించారు. ఇదే సమయంలో మంత్రులపై వస్తున్న ఆరోపణలు , విమర్శలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని అన్నారు. ప్రజల సమస్యల సాధన పై మంత్రులు స్పందించడం లేదని , కలిసి వేడుకున్న పరిష్కారం కావడం లేదని బహిరంగ ప్రచారం జరగడం గమనార్హం పేర్కొన్నారు. తమకు అఖండ విజయాన్ని ప్రసాదించిన అన్ని వర్గాల ప్రజల రుణం తీర్చుకునే విధంగా మంత్రులు విధులు నిర్వహించాలని తెలిపారు. మార్వాడి గో బ్యాక్ అంశంపై స్పందిస్తూ ఇది సరికాదన్నారు. వారు కూడా భారతీయ-ులేనని , ఎక్కడైనా వ్యాపారం చేసుకోవచ్చని తెలిపారు. కాకుంటే మార్వాడీలు తమ దగ్గర స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని సూచించారు. స్థానికంగా స్నేహపూర్వక వాతావరణం ను మార్వాడీలు సృష్టించాలని , ఇతరులు కూడా ఇలాంటి వాతావరణాన్ని స్వాగతించాలని కోరారు.

## విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.**



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్టు 22 : ( సమయం న్యూస్ ) :**విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం ఆయన మణుగూరులోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల , వసతి గృహం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశి ంచారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## నియమానికి దరఖాస్తుల ఆహ్వానం

**జనగాం ఆగస్టు22( సమయం న్యూస్). :** జిల్లాలోని గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో సి.ఆర్.టి SGT, PET, School Assistant Maths పని చేయుటకు అర్హులైన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హనుమకొండ లో ఉన్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి ప్రేమ కళ తెలిపారు.స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ ఖాళీలు 1, పీఈటి 1, ఎస్. జి. టి. 2, మొత్తం గా నాలుగు ఖాళీలు ఉన్నాయన్నారు. స్థానిక గిరిజన అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని,బాలికల పాఠశాలల్లో మహిళ అభ్యర్థులను నియమించడం జరుగుతుందన్నారు. 1వ తరగతి నుండి 7వ తరగతి వరకు (వరుసగా 4సంవత్సరములు) జనగాం జిల్లాలో చదివిన అభ్యర్థులు ఆ జిల్లా స్థానికులుగా పరిగణించబడతారన్నారు.. SGT కొరకుఇంటర్మీడియేట్, D.Ed మరియు TET Paper-1 తప్పని సరిగా పాస్ అయి ఉండవలెను, స్కూల్ అసిస్టెంట్ Maths B.Sc.,B.Ed ÔÃ TET పాస్ అయి ఉండాలని, ఫిసికల్ ఎడ్యుకేషన్ టీచర్ కొరకు UGDPED/BPED ట్రైనింగ్ పాస్ అయి ఉండాలన్నారు. జనగాం జిల్లా స్థానిక అభ్యర్థులను వ్రాత పరీక్ష, డెమో పరీక్ష ద్వార ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. గతంలో దిగువపేర్కొన్న విషయంలో సి. ఆర్. టి లుగా పని చేసిన అభ్యర్థులకు దరఖాస్తు చేసికోనుటలో ప్రోత్సాహం ఇవ్వబడుతుందన్నారు.ఈనెల 21వ తేదీ నుండి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని దరఖాస్తుల స్వీకరణకు చివరి తేది: 30-08-2025 సా 5.00 గం.ల వరకు ఉంటుందన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు సరైన ధ్రువ పత్రాలతో పూర్తి చేసిన ధరఖాస్తులను హనుమకొండ లోని అంబేద్కర్ భవనం ఎదురుగా, అశోక కాలనీ లో ఉన్న జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారిగారి కార్యాలయంలోదరఖాస్తులు సమర్పించాలని కోరారు.

## హుస్నాబాద్ నియోజక వర్గంలో ముమ్మరంగా పనుల జాతరకు శ్రీకారం.

**హుస్నాబాద్/:** కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ మండలంలోని మహమ్మదాపూర్ గ్రామంలో ఏంజిఎన్ఆర్ఈజీఎస్ కింద 20లక్షల నిర్మాణ వ్యయంతో నూతన గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్...ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి, అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్, ఆర్డీవో రామ్మూర్తి, డిఆర్డిఓ జయదేవ్ ఆర్య, ఏసిపి సదానందం, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ తానజీ, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి ఇతర ముఖ్య నేతలు అధికారులు..

## ఉపాధి హామీ క్రింద సామాజిక వ్యక్తిగత ఆస్తులను సృష్టించాలి

**• జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం, ఆగస్టు 22 : ( సమయం న్యూస్ )**ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి, వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ పర్యటించి పనుల జాతర -2025 ను ప్రారంభించి , మాట్లాడారు . ఉపాధిహామీ క్రింద 3 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణి కి చెందిన పౌల్ట్రీ షెడ్లు, 1 లక్ష రూపాయల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపది కి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏ ఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర-2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూ-ర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన కు ప్రాధాన్యత ఇస్తున్నట్లు అన్నారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు అన్నారు. ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ అన్నారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానం తో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. వంద రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యాగ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపది లకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు.గ్రామంలో సమస్యలు, పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశాలి చ్చా రు.డిఆర్డీవో ఎన్. సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునా థపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెం కటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిద ంపాడు గ్రామ పం చాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# పనుల జాతర ను సద్వినియోగం చేసుకోవాలి.

**రఘునాథ్ పల్లి ఆగస్టు22( సమయం న్యూస్).:** శుక్రవారం రఘునాథపల్లి గ్రామ పంచాయతీలో ఏర్పాటుచేసిన గ్రామ సభకు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎం రాంబాబు తో కలిసి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ పాల్గొని పనుల జాతర-2025 కార్యక్రమం ప్రారంభి ంచారు. ఈ గ్రామసభలో.. ఆసక్తి గల లబ్దిదారులు పశువుల కొట్టాలు, వ్యక్తిగత సోక్ పిట్‌ల కోసం దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ....జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు (నరేగ) ఎంసిసి పనుల జాతరలో అర్హులైన వారందరూ తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. జాబ్ కార్డు లేనివారు పొందాలని, పనుల జాతర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారులు... పశువుల కొట్టాలు, మేకల షెడ్ లు,, చెక్ డ్యామ్‌లు, పౌల్ట్రీ షెడ్‌లు మొదలైన పనులు చేపట్టేందుకు ఈ పనుల జాతర కార్యక్రమంలో మంజూరి పొందవచ్చునన్నారు...ప్రధానంగా మహిళల పాత్ర ముఖ్యమైనదని, మహిళా శక్తి సంఘాల ద్వారా కావలసిన పనులను చేపట్టవచ్చునని అన్నారు. వ్యక్తిగత సోక్ పిట్ లబ్ధిదారులు ముందుకు రావాలని మంజూరు చేస్తామన్నారు. అత్యధికముగా ఎక్కువ రోజులు పనిచేసి ఎక్కువ వేతనాలు పొందిన ఉపాధి హామీ కూలీలను , కార్మికులను అదనపు కలెక్టర్ సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కోదండరాం ఎంపీడీవో జి శ్రీనివాసులు ఏపిఎం ఎల్ల స్వామి ఏపీఓ బి శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, స్వయం సహాయక సంఘాల మహిళలు, ఆశా లు, సామాజిక సహాయ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామాల అభివృద్ధికి పనుల జాతర ముమ్మరం

**చిట్యాల ఆగస్ట్ 22( సమయం న్యూస్) :** గ్రామాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025ను చేపట్టినట్లుభూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. పల్లెలు మురిసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025 కార్యక్రమాన్ని చేపట్టినట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చిట్యాల మండలంలో 40 లక్షలతో నూతనంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు, 3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, టేకుమట్ల మండలం మందవారిపల్లిలో 20 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతోనిర్మించిన గ్రామ పంచాయతి భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించటానికి పనుల జాతర-2025 కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూ-ర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొత్త పనులకు భూమిపూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు, సెగ్రిగేషన్ షెడ్లు, కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ లు, గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఇందిరా మహిళాశక్తి ఉపాధి భరోసా కింద చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా సంఘాలకు కోళ్లు, పశువుల, గొర్రెల షెడ్లు, వ్యవసాయ బావుల నిర్మాణంతో పాటు పండ్ల తోటల పెంపకం, ఇంకుడు గుంతలు, మరు గుదొడ్లు వంటి పనుల మంజూరు పత్రాలు అందచేశారు. ఫల వనం.. వనమహోత్సం కింద ఈత, తాటి, పండ్లతోటల పెంపకం చేపట్టే లబ్ధిదారులను గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో పల్లెల్లో నూతన పనులు ప్రారంభించేందుకు.. వాటిని పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు బాటలు పడనున్నాయని, ఉపాధి హామీ కూలీలు, స్వయం ఉపాధి పొందేవారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 1075 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టినట్లు తెలిపారు. .ఇందుకోసం 3.93 కోట్లు అంచనా తయారు చేసినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ లో 375 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ ఉపాధి పనిదినాలు చేసిన దివ్యాంగుల కుటుంబాలు, పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందిని, భూగర్భజలాలు, చెట్ల పెంపకంలో భాగస్వాములయిన వారిని సన్మానించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీన్ పనులు, పల్లె ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర˘మంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్డీఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత, పీఆర్ ఈ ఈ వెంక˘టేశ్వర్లు, ఎంపిడివోలు అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వ్యతిరేక విధానాలను తిప్పికొడుతూ..సెక్రటేరియట్ ముట్టడి

## శేరిలింగంపల్లి అసెంబ్లీ బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్





**శేరిలింగంపల్లి ఆగస్ట్ 22 సమయం న్యూస్: కే.బీ.రాజు.**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పిలుపుమే-రకు సేవ్ హైదరాబాద్ పేరుతో శుక్రవారం నిర్వహించిన సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొనేందుకు భారీ సంఖ్యలో శేరిలింగంపల్లి నియోజకవర్గ బీజేపీ శ్రేణులతో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్ ను పోలీసులు అరెస్టు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధివిధానాలను తిప్పి కొట్టాలని నిరసిస్తూ సచివాలయం ముందు వారు భారీ ఎత్తున ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ సందర్భంగా మారబోయిన రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ప్రజా పాలన అని మాయమాటలు చెప్పి మోసం చేస్తూ సెక్రటేరియట్ నలుమూలల పోలీసులతో పహారా కాస్తూ ఎక్కడిక్కడ అరెస్టుల పర్వం కొనసాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నియంతలా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు, జీహెచ్ఎంసీ పరిధిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోర వైఫల్యమైందని, మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దే ఉందన, అధికారులతో సమీక్ష చేసి ప్రజల గురించి ఆలోచన చేసిందే లేదన్నారు,ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటే మొన్న రామంతాపూర్ లో కరెంట్ షాక్ తగిలి 5 మంది, బండ్లగూడలో ఇద్దరు చనిపోయేవారా అని ప్రశ్నించారు ,జిహెచ్ఎంసి పరిధిలో వారి శాఖల పరిస్తితి అధ్వానంగా ఉందని , విద్యుత్ శాఖ గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచిది, కరెంట్ ఎప్పుడూ వచ్చిద్దో, ఎప్పుడూ పోయిద్దో తెలియని పరిస్థితి ఉందన్నారు,కరెంట్ స్థంబాల ఏర్పాటు చేసి వాటి నిర్వహణ ,ప్రజల ప్రాణాలు గాలికి వదిలేశారు, వర్షాకాలంలో ఎక్కడపడితే అక్కడ నీళు ్ళ నిలవడం, రోడ్లు కొట్టుకుపోవడం, గుంతలు ఏర్పడి ప్రజల ఇబ్బందులు పడుతున్నారు,శానిటైజేషన్ ఐతే మరీ దారుణం ,ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, డంపింగ్ యార్డులు, ప్రజల ఆరోగ్యం గాలికి వదిలేశారు, టౌన్ ప్లానింగ్ అధికారులు, కబ్జాదారులు ఒక్కటై వీళ్లే పర్మిషన్లు ఇచ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టిస్తున్నారని అన్నారు, నాళాల విస్తరణ లేదు, ఆక్రమణలను తొలిగించేది లేదన్నారు, రోడ్లపై నీళ్ళు నిలవడం ఆగేది లేదు, ట్రాఫిక్ సమస్యలు తీరేది లేదని ఎద్దేవా చేశారు, ప్రజల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం లేదూ, తీసుకున్నా స్పందన లేదన్నారు, , పన్ను వసూళ్లపై ఉన్న శ్రద్ధ ప్రజలకు అందించే సేవలపై మాత్రం లేదని, ప్రభుత్వాన్ని ,అధికారులను ప్రశ్నించడం మన హక్కు అని , ప్రభుత్వం , అధికారులు ఏమైనా మార్పులు వస్తాయేమోనని ఒకటిన్నర సంవత్సరం చూసాం ఇక అధికారులను, ప్రభుత్వాన్ని పని చేయించేలా ఒత్తిడి తెచ్చే సమయం ఆసన్నమైందన్నారు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం బ్రహ్మోత్సవాలు

- ఈ నెల 27 నుండి ప్రారంభం కానున్న బ్రహ్మోత్సవాలు
- ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు,ఆగస్టు 22,(సమయం న్యూస్) :** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఈనెల 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తన నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వంటశాల తో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా 27వ తేదీ రోజు మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర, లడ్డు వేలం పాట, రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా మా స్థలాన్ని ఆక్రమించారు

## బాధితుల ఆవేదన



**భద్రాద్రికొత్తగూడెం,ఆగస్టు22 :(సమయం న్యూస్ )** దౌర్జన్యంగా మా స్థలాన్ని ఆక్రమించడమే కాకుండా దర్జాగా నిర్మాణాలు చేస్తున్నారని దీనిపై ప్రశ్నిస్తే అడ్డం తిరిగి బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు మద్దాల రాములు, మద్దాల గోవర్ధన్ లు ఆరోపించారు. శుక్రవారం బాబు క్యాంప్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ భూమిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు , దౌర్జన్యాలపై జరిగిన అన్యాయంను వివరించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం విద్యానగర్ కాలనీ గ్రామ పంచాయితీ పరిధిలో గల సర్వే నెంబరు 17/1, 17/2, 17/3 లో ఐదు ఎకరాల ఐదు గుంటల భూమి తమ తాత పేరు మీద రిజిస్ట్రేషన్ అయిందన్నారు. అప్పటి నుండి నేటి వరకు కూడా ఈ ఆస్తి తమ ఆధీనంలోనే ఉందని పేర్కొన్నారు. తమ తాత తదనంతరం మా నాన్నకి వారసత్వంగా చెందినటువంటి ఈ భూమిని ఇతర వ్యక్తుల వద్దనుండి కొనుగోలు చేసినట్లుగా దొంగ కాగితాలు సృష్టించారని తెలిపారు. కొందరు కుమ్మక్కై దర్జాగా తమ భూమిలో నిర్మాణాలు చేయడం బాధాకరమన్నారు. ఈ విషయంపై ఇటీవల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అయినప్పటికీ న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు జరుగుతున్న అన్యాయంపై రాష్ట్ర ముఖ్యమంత్రికి, ఉప ముఖ్యమంత్రికి, రెవెన్యూ శాఖ మంత్రికి, జిల్లా కలెక్టర్కు తాసిల్దార్ కు ఇతర శాఖల అధికారులకు ఆధారాలతో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తిరిగి తమ భూమి తమకు దక్కేవరకు పోరాటం చేస్తామని న్యాయం కోసం ఎంత దూరమైన పోతామని బాధితులు స్పష్టం చేశారు.

# గడ్డపోతారం లో న్యూలాండ్ పరిశ్రమ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం






**పటాన్ చెరు,జిన్నారం , ఆగస్టు 22(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం న్యూలాండ్ పరిశ్రమ వారు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ శ్రీ హొలిస్టిక్ వైద్యులు డాక్టర్ కవిత, డాక్టర్ అడ్రియన్ రోస్ ల బృందం ఈ శిబిరంలో పాల్గొని సుమారు 350 మంది గ్రామస్తులకు జనరల్ చెకప్,డయాబెటిస్,కంటి పరీక్షలు,వివిధ వైద్య పరీక్షాలు నిర్వహించారు. రోగులకు కావలసిన జనరిక్ మందులను, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ కమీషనర్ వెంకటరామయ్య, మేనేజర్ మధుసూదన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమీషనర్ వెంకట రామయ్య మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పరిశ్రమల తోడ్పాటు ఎంతో అవసరమని ఆయన అన్నారు. వలస కూలీలు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు. సమాజానికి ఉపయోగపడే ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు న్యూ ల్యాండ్ పరిశ్రమ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డపోతారం మాజీ సర్పంచ్ లు ప్రకాష్ చారి, ఎంపీ అశోక్, శ్రీనివాస్, న్యూల్యాండ్ పరిశ్రమ యాజమాన్య సిబ్బంది హెచ్ఆర్ వరప్రసాద్, రోహిణి, పిఆర్ఓ మధు బాబు, సిఎస్ఆర్ కోఆర్డినేటర్ యాదగిరి, హెచ్ఆర్ అడ్మిన్ రాజేష్, సిబ్బంది,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు అక్రమిస్తే కఠినచర్యలు

- జిన్నారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్



**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 22(సమయం న్యూస్) :** ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని జిన్నారం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ తెలిపారు. శుక్రవారం ఖాజీపల్లి సర్వే నంబర్ 181లోని ప్రభుత్వ భూమిలో కొందరు ఆక్రమణదారులు స్థలాన్ని ఆక్రమించి, రాత్రికి రాత్రి పునాదులను తీశారు. ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ జయప్రకాష్ నారాయణ ఘటన స్థలానికి చేరుకొని, జెసిపి సహాయంతో పునాదులను మొత్తం పూడ్చి వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతం హైదరాబాద్ పట్టణానికి సమీపంలో ఉండడం చేత ఈ ప్రాంతానికి చాలా విలువుందని ఆయన తెలిపారు. చాలామంది అక్రమార్కుల కన్ను ఈభూమిపై పడిందని ఆయన అన్నారు. అందుకోసమే ఆక్రమణదారులు రెచ్చిపోయి ఇష్టానుసారంగా కబ్జాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఎవరైనా హద్దుమీరి ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. త్వరలోనే అన్ని ప్రభుత్వ భూములకు సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు.

## మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడా పోటీలు.

**రాయపోల్,ఆగస్టు22:** మండల స్థాయి ఎస్జిఎఫ్ క్రీడల పోటీలు సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్నట్లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రం రాయపోలు ఉన్నత పాఠశాలలో ఎస్ డి ఎఫ్ క్రీడల నిర్వాహణ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో నిర్వహించే ఎస్ జి ఎఫ్ అండర్ 14, అండర్ 17 కేటగిరీలుగా కోకో కబడ్డీ వాలీబాల్ ఆటలు ఆడతారన్నారు. పూర్తి వివరాలకు ఎస్జిఎఫ్ మండల కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి 9866504089 సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, పీడీలు పావని మమత రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరణ.



**రాయపోల్,ఆగస్టు22:** వడ్డేపల్లి, రాయపోల్, బేగంపేట ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ లో నుంచి ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది ప్రధానోపాధ్యాయులుగా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. వడ్డేపల్లిలో వై గోవర్ధన్, బేగంపేటలో ప్రమీల, రాయపోల్లో వెంకటేశ్వర్లు మండల విద్యాధికారి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసి విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు.

## ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే.



రాయపోల్ మండలంలోని అనాజీపూర్ గ్రామానికి చెందిన అనుకూల గారి నారాయణ గౌడ్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ నేమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే వెంటనే స్పందించి రూ. 2 లక్షల ఎల్ వో సి ని మంజూరు చేయించి శుక్రవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మెరుగైన వైద్యం కోసం ఎన్ ఓ సి ని అందజేసిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యాదగిరి,నాయకులు గురు ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పటాన్ చెరు, గుమ్మడిదల, ఆగస్టు 22,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడి దలమున్సిపల్ పరిధిలో గల 132 కె వి విద్యుత్ సబ్ స్టేషన్లో 33 కెవి దుందిగల్ ,జిన్నారం, సోలక్ పల్లి, శివనగర్,సబ్ స్టేషన్ లలో బ్రేకర్ మరమత్తుల కారణంగా, దుండిగల్ ఎయిర్ ఫోర్స్ అకాడమీ 33/11 కెవి సబ్ స్టేషన్ లో 33/11 కేవీ ప్రకృతి నివాస్ కు బొంతపల్లి దోమడుగు ఇండస్ట్రియల్ ఫీడర్లపై ఉన్న పరిశ్రమలు, అన్నారం, దోమడుగు, వీరభద్ర నగర్, ఆయా సబ్ స్టేషన్ గ్రామాలకు,ఇండస్ట్రియల్ ఫైడర్ల పై ఉన్న పరిశ్రమలకు శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏ డి దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ అసౌకర్యానికి ఆయా గ్రామాల వినియోగదారులు,పారిశ్రామిక వేత్తలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బొంతపల్లి ఏ ఈ రవీందర్, జిన్నారం ఏ ఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# ఆగస్టు 7 నుండి 25 వరకు వాడవాడలా ఘనంగా బీపి మండల్ జయంతి ఉత్సవాలు

### బేరి రామచందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి ఆగస్టు 22 సమయం న్యూస్ కేబి రాజు .**

బీసీ కమిషన్ చైర్మన్ బిందెశ్వర్ ప్రసాద్ మండల్ జయంతి వారోత్సవాల సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో శుక్రవారం శేరి లింగంపల్లి ప్రముఖ బీసీ నాయకులు కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో కలిసి బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ బిపి మండల్ అమర్ హై. బీపీ మండల్ ఆశయాన్ని సాధిస్తాం ..బిపి మండల్ సిఫార్లను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేసి నివాళులర్పించారు, బీపీ మండల్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. విద్యా వైద్యం ఆరోగ్యం కోసం బడుగు బలహీన వర్గాల ప్రజలు లక్షలు లక్షలు రూపాయలు చెల్లించలేరు. బీపీ మండల్ అమరహే నినాదాలతో మనకు సామాజిక రాజకీయ న్యాయం జరిగే వరకు పోరాడుదాం అని ప్రజలకు పిలుపునిచ్చారు. మనదేశం లో పేదలు ఆకలి చావులతో ఆత్మహత్యలతో ముఖ్యంగా వ్యవసాయ దారులు కుటుంబాల ఆత్మహత్యలు పెరిగిపోయినవి. పేదరిక నిర్మూలనలో భాగంగా పేదలకు న్యాయం జరగాలంటే రాజకీయ సామాజిక ఆర్థిక విద్యా వైద్య అన్ని విధాల న్యాయం జరగాలంటే అధికారమే ముఖ్యం. అధికారం సాధించుకుందామన్నారు. మన ఐకమత్యమే మనకు బలం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని మన ఓట్లు మనం వేసుకుంటే గ్రామస్థాయి నుంచి ఢిల్లీ వరకు 70 శాతం సీట్లను వార్డ్ మెంబర్ నుండి పార్లమెంట్ మెంబర్ వరకు మనమే గెలుచుకుంటామని గంటపథంగా తెలిపారు ,ఇందులో కార్పొరేటర్ నాగేందర్ యాదవ్ తో పాటు బీసీ



బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ , శేర్లింగంపల్లి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు అడ్వకేట్ బి రమేష్ యాదవ్ప్రధాన కార్యదర్శిబి కృష్ణ, సీనియర్ జర్నలిస్ట్ రామకృష్ణ గౌడ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బిసి సంక్షేమ సంఘంఉపా ధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ , ఆర్టీసీ సురేష్ యాదవ్, వడ్డెర సంఘం కిషోర్, పద్మశాలి సంఘం అశోక్, రజక సంఘం రాజేష్, విశ్వకర్మ సంఘం హరి చారి, నాయి బ్రాహ్మణ సంఘం కిషోర్, సైదులు యాదవ్, మణికంఠ, మహిళా మండలి అమ్మాయి జి అధ్యక్షురాలు సంగమ్మ,, విజయలక్ష్మి కొండాపూర్ డివిజన్ అధ్యక్షురాలు, శేరిలింగంపల్లి అధ్యక్షురాలు లలితారాణి, మహిళా మణులు అభిమానులు పెద్దలు బీసీ నాయకులు పాల్గొని విజయవంతంగా జరుపుకున్నారు

# ప్రజల స్థానిక సమస్యలపై పట్టింపు లేని ప్రభుత్వాలు

- రైతులకు సరిపడా యూరియా, పంట రుణాలు తక్షణమే అందించాలి
- గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలి
- సీజనల్ వ్యాధుల నివారణకు విరివిగా హెల్త్ క్యాంపులు నిర్వహించాలి
- నర్సంపేట ఆర్డీవో ఆఫీస్ వద్ద ఎంసిపిఐ(యు) ధర్నాలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విస్మరించి రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నాయని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధి ప్రదర్శించకపోతే ప్రజలే తగిన బుద్ధి చెప్పక తప్పదని హెచ్చరించారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎం సి పి ఐ (యు) నర్సంపేట డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న తక్షణ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఆర్డిఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఈ వర్షాకాల సీజన్లో రైతులు ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై ముందస్తు ప్రణాళికలను రూపొందించి అందుకు తగిన విధంగా కావలసిన సౌకర్యాలను సిద్ధం చేసుకోవాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అది విస్మరించి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నిస్తున్నాయి తప్ప చిత్తశుద్ధితో సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం లేదని దాంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజానికం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రధానంగా రైతులు తాము వేసిన పంటల కోసం ఎన్నడూ లేని విధంగా యూరియా కావాలని గంటల తరబడి క్యూ లైన్ లలో నిలబడిన దొరకని పరిస్థితి నెలకొన్నదని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను తప్పుదోవ పట్టించే విధంగా కావలసినంత యూరియా నిల్వలు ఉన్నాయని కొరత లేదని చెప్తూనే ఇంకోవైపు కేంద్రం వల్లనే కొరత ఏర్పడిందని చెప్పు రైతులను గందరగోళపరుస్తూ కావాల్సిన అంత యూరియా మాత్రం అందించడం లేదని ఇది రైతుల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఉన్న చిత్తశుద్ధి అని విమర్శించారు. ఇప్పటికైనా తక్షణమే రైతుల సరిపడా యూరియా అందించాలని కోరారు. అలాగే రైతులకు కావాల్సిన పంట రుణాలు ఎక్కడా ఏ బ్యాంకు ఇవ్వడం లేదని తక్షణమే బ్యాంకర్ల సమావేశం ఏర్పాటు చేసి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట వేసిన ప్రతి రైతుకు పంట రుణం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే వర్షాకాల సీజన్లో గ్రామీణ పట్టణ ప్రాంతాలన్నీ నీరు నిలిచి చెత్తాచెదారంతో దుర్గంధంగా మారి దోమలు ఈగలు క్రిమి కీటకాలతో సీజనల్ వ్యాధుల బారిన పడుతున్న కనీసం బ్లీచింగ్ ఫాగింగ్ పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదని తక్షణమే స్థానిక సంస్థలకు ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యల పరిష్కారానికి చొరవ చూపించాలని అలాగే మున్సిపల్ వార్డుల్లో గ్రామాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధుల బారిన పడిన ప్రజలకు తగిన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేలు అధికార యంత్రాంగం ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలని పేదల నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరారు. సమస్యలపై ప్రభుత్వ యంత్రాంగం స్పందించకపోతే ఎక్కడికి అక్కడ ప్రజా పోరాటాలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్థానిక ఆర్డిఓ శ్రీమతి ఉమా రాణి గారికి సమస్యలతో కూడిన వె-ంమోరాండాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గోనె కుమారస్వామి రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న వంగల రాగసుధ ఏఐకేఎఫ్ జిల్లా కార్యదర్శి కుసుంబా బాబూరావు నాగెల్లి కొమ-రయ్య సింగతి మల్లికార్జున్ కేశెట్టి సదానందం డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి డివిజన్ నాయకులు కలకోట్ల యాదగిరి అల్లి సాబ్ దామ సాంబయ్య మార్త నాగరాజు అనుమాల రమేష్ కర్నే సాంబయ్య స్వరూప సునీత హరిబాబు సామ్యూల్ గణిపాక బిందు తదితరులు పాల్గొన్నారు.

# రాంసాగర్ గ్రామంలో పనుల జాతర ప్రారంభం

**రాయపోల్,ఆగస్టు22:** రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం ఘనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా గ్రామంలో మురికికాలువలను శుభ్రం చేయడం,ఇంటింటికి చెట్లను పంపిణీ చేసి నాటించారు. అలాగే ఇంటింటి ఆరోగ్య సర్వే నిర్వహించి జ్వరంతో బాధపడుతున్న వారిని గుర్తించి రాయపోల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపి రక్తపరీక్షలు చేయించారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, డ్రైడే%-%ఫ్రైడే యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో రాంసాగర్ పంచాయతీ కార్యదర్శి వి. గణేష్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, గ్రామ కారోబార్ రాగి హరికృష్ణ, ఆశా కార్యకర్తలు గిరిజ, సుకన్య, విలేజ్ శానిటేషన్ సిబ్బంది సుజాత, నర్సమ్మ, నాంపల్లి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. వీరందరిని శాలువాలతో సన్మానిం చారు .గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



రాయపోల్ లో పనుల జాతర.

అలాగే మండల కేంద్రం రాయపోల్ లో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పౌల్ట్రీ ఫామ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సఫాయి కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రాములు, టెక్నికల్ అసిస్టెంట్ రవి, సెక్రెటరీ శివకుమార్, కారోబార్ ప్రసాద్ సఫాయి కార్మికులు ఎల్లం, ఎల్లవ్వ, లక్ష్మి,బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణ శుక్రవార పూజలు

- శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో పోటెత్తిన భక్తులు
- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించామన్న ఆలయ కమిటీ చైర్మన్



**పటాన్ చెరు, గుమ్మడిదల, ఆగస్టు 22,(సమయం న్యూస్) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వీరన్న గూడెం గ్రామంలో గల శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో శ్రావణ మాస శుక్రవారపూజలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో రావడం జరిగిందని ఆయన తెలిపారు. ఆలయంలో శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ప్రత్యేక రుద్రాభిషేక కార్యక్రమాలు,అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, నిర్వహించారు. ఆలయానికి భక్తుల అధిక సంఖ్యలో రావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసామని ఆయన తెలిపారు. ఆలయంలో రాజగోపురం నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయని ఆయన అన్నారు.గుమ్మడిదల మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి మహారాజగోపురానికి ఐదు లక్షల రూపాయల విరాళాలు అందజేశారని ఆయన తెలిపారు. దాతల సహకారంతో ఆలయాన్ని అన్ని రకాల అభివృద్ధి పథంలో నడిపిస్తామని ఆయన తెలిపారు. ఆలయంలోని నందీశ్వర విగ్రహానికి భక్తుడు బాలరాజు గుప్తా రెండు లక్షల రూపాయల విలువ గల ఇత్తడి తాపడాన్ని విరాళంగా చేయించాడని ఆయన తెలిపారు. భక్తులు విరాళాలు అందించి ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తున్న అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శశిధర్, అర్చకులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈ ముందస్తు అరెస్టులు ఇంకెన్నాళ్లు

- బిజెపి మండల అధ్యక్షుడు పడిగ దాసు



**వెల్దుర్తి ఆగస్టు 22, ( సమయం న్యూస్):** సెక్రటేరియట్ ముట్టడికి బిజెపి నేతలు తరలి వెళ్తున్నారని సమాచారంతో వెల్దుర్తి మండల బిజెపి నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెక్రటేరియట్ ముట్టడి కి వెళ్తున్నాం అనే నెపంతో తనతో పాటు మండల ఉపాధ్యక్షుడు కుస్తీ బాలకిషన్, కరే వెంకటేశం, గజం చంద్రశేఖర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు నవీన్ పటేల్, సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి, నాగరాజు,లను ఎలాంటి సమాచారం లేకుండా అక్రమంగా అరెస్టు చేయడం ఈ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అణిచివేతకు నిదర్శనం అని అన్నారు. ఇటువంటి అరెస్టులు ఎన్ని చేసినా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నెరవేర్చే వరకు బిజెపి పోరాటం కొనసాగిస్తుందని అన్నారు.

# పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి: సిఐ సైదులు.





**మద్దూరు, ఆగస్టు 22(సమయం న్యూస్) :** నారాయణ పేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు

శుక్రవారం రోజు మద్దూర్ పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకులు, హిందూ మత పెద్దలందరితో శాంతి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ సైదులు మాట్లాడుతూ... రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు. మద్దూర్ మండలంలోని గణేష్ మండపాల నిర్వాహకులతో వినాయక విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని https://policeportal.tspolice.gov.in/index.htm పోలీస్ పోర్టల్ లో తప్పకుండా నమోదు చేసుకోవాలని, అలా నమోదు చేసుకోవడం వల్ల ఎక్కడ ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే చేరుకొని పరిష్కరించడం జరుగుతుందని అందుకొరకు తప్పకుండా గణేష్ విగ్రహాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీస్ ఫోర్టల్ లో నమోదు చేసుకోవాలని కోరారు. మండల పరిధిలో డీజేలకు అనుమతి లేదని ప్రతి ఒక్కరు గమనించాలని ఎవరైనా డీజెలు పెడితే వాటిని సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వారు పూర్తి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పండగలను ప్రజలంతా సామరస్యంగా జరుపుకోవాలని అధికారులు తెలిపారు. మంటపాల వద్ద పోలీసు వారి సూచనలు తప్పకుండా పాటించాలని తెలిపారు. పండగల సమయంలో ప్రజలంతా సంయమానం పాటించాలని సూచించారు. అలాగే సోషల్ మీడియాలో ఒక మతాన్ని, వర్గాన్ని కించపరుస్తూ పోస్టులు చేయరాదని అలాంటి పోస్టులు చేసే వారిపై, గ్రూప్ అడ్మిన్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయాల్ 100 పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం మద్దూరు మండలంలో వినాయక విగ్రహాలు వేసి గణేష్ మార్గ్ పరిశీలించి గణేష్ విగ్రహాలు వెళ్లే రూట్లలో విద్యుత్ వైర్లు కేబుల్ వైర్లు లేకుండా చూడాలని, గుంతలు పడ్డ రోడ్డుకు ప్యాచ్ వర్క్ చేయాలని అధికారులకు సిఐ తెలిపారు. గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేసే ' కా చెరువుని' పరిశీలించి అక్కడ క్లీనింగ్, బారి కెట్స్ ఏర్పాటు, లైటింగ్ తదితర ఏర్పాట్ల గురించి పరిశీలించి నిమజ్జనం చేసే సమయానికంటే ముందు అని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి శ్రీకాంత్, ఇరిగేషన్ ఏఈ రామకృష్ణ, పంచాయతీరాజ్ ఏఈ సందీప్ రెడ్డి, విద్యుత్ అధికారి వెంకట్ రెడ్డి, ఇతర అధికారులు, మండపాల ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డికి భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం.



**వికారాబాద్, ఆగస్టు 22, (సమయం న్యూస్) :** జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి చేసిన విశేష సేవలకు గాను భారత నౌకాదళం నుండి ప్రశంసా పత్రం లభించింది. భారత నౌకాదళ ఉప అధిపతి, వైస్ అడ్మిరల్ తరుణ్ సోబ్తి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విధి నిర్వహణలో చూపించిన అంకితభావం,నిబద్ధత,మరియు వృత్తి నైపుణ్యానికి ఈ ప్రశంస లభించింది. ఈ గౌరవం పొందడం పట్ల ఎస్పీ నారాయణ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

# తెలంగాణ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ మహాసభను జయప్రదం చేయండి




**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్...**వరంగల్ ఎంజీఎం సెంటర్లో ఏఐసిటియు ఆధ్వర్యంలో. md మహబూబ్ పాషా నాయకత్వన ఆటో కార్మికులు నూతన బోర్డును ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ ఏ ఐ సి టి యు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముక్కెర రామస్వామి ఉపాధ్యక్షులు మాలోత్ సాగర్ గార్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఏ ఐ సి టి యు కార్మిక హక్కుల కోసం నిరంతరం రాజీలేని పోరాటం చేస్తుందన్నారు రవాణా రంగాన్ని కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం కొనసాగుతుందని అన్నారు ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డును వర్తింపజేయాలని తక్షణమే నాలుగు లేబర్ కోడ్స్ ఎత్తివేయాలని మహాలక్ష్మి స్కీం ద్వారా నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు నెలకు 4500 రూపాయలు పెన్షన్ సౌకర్యాలని ప్రమాద బీమా సౌకర్యం 10 లక్షల రూపాయలు కల్పించాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలు కూడా రవాణా కార్మికులకు కల్పించాలని డిమాండ్ చేశారు 23 .8.2025 న ఉదయం 10 గంటలకు జరిగే ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ మొదటి మహాసభ వరంగల్ చార్బోలి నోబుల్ ఫంక్షన్ హాల్ లో జరుగుతుంది ఆటో కార్మికులు ట్రాలీ డ్రైవర్స్ అధిక సంఖ్యలో పాల్గొని మహాసభను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలోఎస్ కే .లతీఫ్ ఎస్ కే .దస్తగిరి ఎంఏ సలాం ఎస్ .శ్రీను ఎంఏ .గఫూర్ ఎస్ రాజు ఎస్ డి హుస్సేన్ యూసఫ్ కిన్నెర స్వామి తదితరులు పాల్గొన్నారు

# తలమడుగు మండలం లో వరద ప్రాంతాలను విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా





**తలమడుగు ఆగస్టు22( సమయం న్యూస్). :** శుక్రవారం అదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం లోని ఉండం గ్రామం లో మెడికల్ క్యాంప్, కొత్తూరు వరద ముంపు ప్రదేశం లో పంట నష్ట పరిశీలన, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాములో ఉన్న యూరియా స్టాక్ వివరాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన, డొ ర్లి గ్రామం లోని శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ను సందర్శించారు .జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా విస్తృతంగా పర్యటించారు. తలమడుగు మండలం యొక్క వివిధ గ్రామాలలో ఏర్పడిన పరిస్థితులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా ఉండం గ్రామంలో ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్ ను సందర్శించి అక్కడి వైద్య సేవల పై అధికారులతో చర్చించారు. అనంతరం కొత్తూరు గ్రామం లో వరద ముంపు ప్రాంతాల్లో పంట నష్టాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. అలాగే, తలమడుగు ఫ్యాక్స్ కేంద్రం, గోదాములో ఉన్న యూరియా నిల్వలపై సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. తరువాత, డొర్లి గ్రామంలోని శిధిలావస్థలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పర్రుషికించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవలే కురిసిన వర్షాలకు జిల్లాలో పంటలు రహదారులు, వంతెనలు దెబ్బతిన్నాయని ఈ క్రమంలో తలమడుగు మండలం లో పంటలు, లోలైన్ ఏరియాలు, రహదారులు దెబ్బతిన్న వివరాలను సంబధిత అధికారులు సర్వే నిర్వహిస్తున్నారని, ప్రత్యామ్నాయ, శాశ్వత పరిష్కార సర్వే నిర్వహించి నివేదికలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు. వర్షాల అనంతరం వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్యాంపులను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, క్యాంపులు నిర్వహించే చోట కు వెళ్లి పరీక్షకు చేసుకోవాలనీ ఆన్నారు. అలాగే గ్రామ ప్రజలు ఇంటిని, ఇంటి ఆవరణ ను శుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిలువకుండ చూడాలని, దోమలు, ఈగలు వాలకుండా పరిశుభ్రంగా ఇంటిని ఉంచుకొని ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలనీ హితవు పలికారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ రాజ్ మోహన్, DAO శ్రీధర్ స్వామి, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

# కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

**పటాన్ చెరు,జిన్నారం, ఆగస్టు 22,(సమయం న్యూస్) :** కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన బొల్లారం పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామశివారులో గల కంకర క్రషర్ లో పనిచేస్తున్న మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన షానీ కుమార్ పానిక్(24) గత కొంతకాలంగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాం. గత సంవత్సరం వివాహం జరిగిందని, వివాహం జరిగిన కొన్ని రోజుల నుండి భార్య భర్తల మధ్య కలహాల ప్రారంభమయ్యాయని ఆయన అన్నారు. గురువారం రాత్రి గొడవలు అధికం కావడంతో మాదారం గ్రామ శివారులో చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం ఉదయం స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు ఆసుపత్రికి తరలించారు. అతని సోదరుడు సచిన్ కుమార్ పానిక్ ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**మణుగూరు ఆగస్టు22( సమయం న్యూస్). :** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శుక్రవారం మణుగూరులోని మహాత్మా జ్యోతిబా ఫూలే పాఠశాల మరియు తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల మరియు వసతి గృహం ఆకస్మికంగా తనిఖీ చేశారు.కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించారు. హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ గారు సూచించారు.తరగతి గదులను సందర్శించిన ఆయన, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వమందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని ఆయన గైడ్ చేశారు.భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషకాహారంతోనూ, రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు.

కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదు అని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి అని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలి అన్నారు. పాఠశాలల నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# నానో యూరియాతో అద్భుత ప్రయోజనాలు.

● జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

**మెదక్ ఆగస్టు22( సమయం న్యూస్) :** లిరసాయన ఎరువులకు ధీటుగా నానో యూరియా తో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.శుక్రవారం తూప్రాన్ పరిధిలోని వెంకట రత్నాపూర్ గ్రామంలో నానో యూరియా వాడకం వలన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని స్వయంగా నానో యూరియా గొప్పతనాన్ని వివరిస్తూ కలెక్టర్ స్వయంగా వరి పొలానికి నానో యూరియా పిచికారి చేస్తూ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నానో తో పర్యావరణ పరిరక్షణ తోపాటు పోషక విలువల సామర్థ్యం ఎక్కువ ఉంటుందని నేలకు, పంట కు మేలు జరుగుతుందన్నారు రైతుల్లో చైతన్యం రావాలిలి అని వివరించారుపంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయన్న ఆలోచనలో రైతులు ఉన్నారని... పంట ఆరోగ్యం, నాణ్యమైన ఉత్పత్తికి పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువులు ఎలా ఉపయోగపడతాయో నానో యూరియా కూడా అంతేనని అధికారులు రైతులకు వివరించాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ , సంబంధిత వ్యవసాయ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# రోగులకు అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలి

● జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

● జడ్చర్ల మండలం గంగాపూర్ పి.హెచ్.సి ని తనిఖీ చేసిన కలెక్టర్

● ఆసుపత్రి నిర్వహణ,ఆవరణలో అపరిశుభ్రత పట్ల ఆగ్రహం వ్యక్తం చేసిన కలెక్టర్



**జడ్చర్ల ఆగస్టు22( సమయం న్యూస్) :** పి. హెచ్.సి వైద్యులు,సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ జడ్చర్ల మండలం గంగాపూర్ పి హెచ్.సి ని ఆకస్మికంగా తనిఖీ చేశారు పి. హెచ్.సి ఆవరణలో వర్షానికి విరిగిపోయిన చెట్టు అలాగే ఉండడం , బయట చెత్తాచెదారం పడి ఉండి చూసి పి. హెచ్.సి లోపల పరిశుభ్రత లేకపోవడం గమనించి కలెక్టర్ సంబధిత వైద్య సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు పి. హెచ్.సి. నిర్వహణ బాగా లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు వైద్యులు,సిబ్బంది పని తీరు మెరుగు పరచుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. పి. హెచ్. సి ఆవరణ, గదులు, పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఓ.పి. రిజిస్టర్ ను పరిశీలించారు . ఇప్పటివరకు ఎంతమంది ఓ.పి.నమోదు అయ్యారు? 64 మంది ఓ.పి .నమోదు చేసుకున్నట్లు మెడికల్ ఆఫీసర్ వివరించారు. పి. హెచ్. సి కి ఎటువంటి కేసులు వస్తున్నారు అడిగి తెలుసుకున్నారు.జ్వరం,దగ్గు, కోల్డ్,ఒళ్ళు నొప్పుల తో వస్తున్నారు అని కలెక్టర్ కు వివరించారు.డెంగ్యూ కేసుల గురించి కలెక్టర్ ఆరా తీశారు. జులై నెలలో 5 డెంగ్యూ కేసులు నమోదు జరిగినట్లు,ఆగస్టు నెలలో ఎటువంటి కేసులు లేవని తెలిపారు ఆసుపత్రిలో మందుల గది, ల్యాబ్ రూం ను పరిశీలించారు. రక్త పరీక్ష లు కు తీసుకున్న టి హబ్ కు ఎప్పుడు పంపిస్తారు అని అడిగి తెలుసుకున్నారుగ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ప్రగతి గురించి పంచాయతీ కార్యదర్శిని వివరాలు అడిగి తెలుసుకున్నారు గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల కింద 64 ఇండ్లు మంజూరు అయినట్లు తెలిపారు.వివిధ దశల్లో నిర్మాణం లో ఉన్నట్లు తెలిపారు.కలెక్టర్ వెంట ఎం.పి.డి. ఓ విజయ్ కుమార్,మండల అధికారులు ఉన్నారు

# ప్రజలు లబ్ధి పొందే విధంగా ప్రణాళికలు రూపొందించండి

● జిల్లా కలెక్టర్ రాజర్షి షా.



**ఆదిలాబాద్ ఆగస్టు22( సమయం న్యూస్) :** ఆది కర్మయోగి అభియాన్ రెస్పాన్సివ్ గవర్నెన్స్ ప్రోగ్రామ్ గిరిజన పరివర్తన కోసం వ్యక్తులు సంస్థలకు సాధికారత కల్పించ కోసం సంబంధిత లైన్ డిపార్ట్మెంట్ అధికారులలతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమాలు DTWO అంబాజీ నోడల్ అధికారి ఆద్వర్యం లో నిర్వహించడం జరుగుతుంది.ఈ సందర్భంగా ఇటీవలే స్టేట్ లో శిక్షణ పొందిన జిల్లా మాస్టర్ ట్రైనర్స్ గా పెసా కో ఆర్డినేటర్ ఆర్క వసంత్ రావ్, ఐటిడిఏ పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్మెంట్, రవిందర్ రాథోడ్ మెడికల్ అండ్ హెల్త్, జాదవ్ గోవింద్ రావు drda, సుజిత్ ఖాన్ విద్యాశాఖ, నర్సమ్మ అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ , ఆఫీసర్ , ఆడే అమర్ సింగ్ డిప్యూటి రేంజ్ అధికారి, సచిన్ కర్మన్ ఖర్ మిషన్ భగీరథ అధికారులు వ్యవహరిస్తారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 16 బ్లాకులలో 150 గ్రామాలను గుర్తించి 17 శాఖల ద్వారా పూరిస్ట్ పూర్ గ్రామాలలో పథకాలు అందేలా చర్యలు చేపడతారని తెలిపారు.ఈ సందర్భంగా ఈ నెల వచ్చే వారం లో ఐటిడిఏ లో మండల్ లెవెల్, బ్లాక్ లెవెల్ కార్యక్రమాలను నిర్వహించి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమాలకు ఏకలవ్య ఫౌండేషన్ సహాయ సహకారాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమాలు నిర్వహించి విలేజ్ డెవలప్మెంట్ యాక్షన్ ప్లాన్ అక్టోబర్ లోగా రెడీ చేయాలనీ అన్నారు.

**"ఆది కర్మయోగి అభియాన్" – గిరిజన సామాజిక మార్పు కోసం జాతీయ ఉద్యమం**

భారత ప్రభుత్వ గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రారంభించిన "ఆది కర్మయోగి అభియాన్" అనేది దేశంలోని గిరిజన వర్గాలను శక్తివంతం చేయడాన్ని లక్ష్యంగా చేసుకున్న సమగ్ర జాతీయ ఉద్యమం. ఈ అభియాన్ ప్రధానంగా అట్టడుగు స్థాయిలో నాయకత్వాన్ని పెంపొందించడం, సమాజంలో సమగ్ర పాలన వ్యవస్థను రూపొందించడం, మరియు సమాజంలో గిరిజనుల క్రియాశీల పాత్రను పటిష్టం చేయడం కోసం రూపొందించబడింది.

**ముఖ్య లక్ష్యాలు:**గిరిజన వర్గాలను సాధికారత దిశగా తీసుకెళ్లడం: దేశవ్యాప్తంగా 550 గిరిజన ప్రాబల్య జిల్లాల్లోని 1 లక్ష గ్రామాలలో 20 లక్షల మంది గిరిజన మార్పు నాయకులను తయారుచేయడం లక్ష్యంగా పెట్టుకుంది.సామర్థ్య నిర్మాణం: స్థానిక నాయకులు, కమ్యూనిటీ ప్రతినిధుల శిక్షణ, ప్రభుత్వ పథకాల సమన్వయం, మరియు సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో సమ–ర్థవంతమైన పాలనను సాధించడమే ఉద్దేశం.

విజన్ 2030: స్థిరమైన అభివృద్ధి లక్ష్యాల (SDGs) కు అనుగుణంగా "గిరిజన గ్రామ విజన్ 2030" రూపకల్పన చేయబడుతుంది, దీని ద్వారా దీర్ఘకాలిక గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేయబడుతుంది.

**అమలు విధానం:**దశలవారీ శిక్షణా కార్యక్రమాలు: రాష్ట్ర, జిల్లా, బ్లాక్ మరియు గ్రామ స్థాయిలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించబడతాయి, స్థానిక నాయకులకు అవసరమైన సామర్థ్యాన్ని అందించేందుకు.

**ఆది సేవా కేంద్రాలు:** ఎంపిక చేసిన గ్రామాలలో వన్–స్టాప్ సెంటర్లు ఏర్పాటు చేసి, ప్రభుత్వ పథకాలు, సేవలను ఒకే చోట అందించి, ప్రజలతో నేరుగా అనుసంధానం చేస్తాయి.

**కమ్యూనిటీ భాగస్వామ్యం:** స్థానిక నాయకులు, మహిళా సంఘాలు, యువత నేతలు, మరియు ఇతర సంఘాలు చురుకైన భాగస్వాములుగా పన్నీ విధుల్లో పాల్గొంటారు.

**ప్రభావం:**ప్రజా–కేంద్రీకృత పాలన: పాలనను ప్రజలకు దగ్గరగా తీసుకురావడం, వారి అవసరాలను గుర్తించి, సకాలంలో ప్రతిస్పందించే వ్యవస్థను నిర్మించడం.

**సమ్మిళిత అభివృద్ధి:** గిరిజన సమాజానికి ప్రాథమిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య, విద్య రంగాలలో మెరుగైన వృద్ధిని సాధించడానికి ప్రాధాన్యం.

ఈ ఉద్యమం, సేవా, సమర్పణ, సాధికారత అనే మూడు సూత్రాలను ఆధారంగా చేసుకొని, గిరిజన సమాజాన్ని వారి అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములుగా మార్చేందుకు ఒక విశిష్టమైన ప్రయత్నంగా నిలుస్తోంది.

**ఆదిలాబాద్ జిల్లా ఆదికర్మయోగి ప్రతిజ్ఞ...**ఆదిలాబాద్ జిల్లా ఆదివాసుల జిల్లా ప్రకృతి అందాలతో కూడిన జిల్లాలోని ఆదికర్మయోగులం–కేస్లాపూర్ నాగోభా భక్తులం –పెన్ గంగా పరివాహక ప్రాంత అదివాసులు గిరిజనులం సేవకులం. మేము సేవాదృక్పథంతో, చిత్తశుద్ధితో, నిజాయితీగా గిరిజనుల అభ్యున్నతికి పాటుపడతాం..పనిచేస్తాం. వినమ్రతతో, ఐక్యతతో సేవను గౌరవంగా భావిస్తూ వినడం, పరిశీలించడం, చర్చించడం ద్వారా వ్యక్తిగత ప్రతిభను కలసి పంచుకుంటూ, ప్రతిభావంతమైన సేవలు చేస్తూ వారి సామర్థ్యాభివృద్ధి సాధించి, అవకాశాల కల్పనకు కృషి చేస్తాము.వారి భాష, సంస్కృతులను గౌరవిస్తూ, విలువలను పాటిస్తూ సురక్షితమైన సంభాషణలను, సామాజిక మధ్యమాల ద్వారా అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తూ, పవిత్రమైన గిరిజన ప్రాంత సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ మేము మా ప్రాంతాన్ని ఆదికర్మయోగిగా వారి అభివృద్ధిని ఆకాంక్షిస్తూ, భారతదేశంలో, తెలంగాణ రాష్ట్రంలో మా జిల్లాలో విలువలతో కూడిన నవ సమాజాన్ని నిర్మిస్తామని, అడవి తల్లి బిడ్డల ప్రాంత అభ్యున్నతికి పాటు పడతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఆదిలాబాద్! జై ఆదికర్మయోగి!! జై జై ఆదికర్మయోగి!!!జిల్లా పాలనాధికారి అధికారులతో ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ సలోని, ట్రైబల్ ఆఫీసర్స్, సంబధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ హైదరాబాద్ లో ముమ్మరంగా రోడ్డు సేఫ్టీ డ్రైవ్

● పనులు పురోగతి పై కమిషనర్ మానిటరింగ్.
● వేగంగా పూర్తికి దిశా నిర్దేశం
● రోడ్ల మరమ్మత్తు ఫిర్యాదులపై
● సత్వర స్పందనకు జీహెచ్ఎంసీ కి నెటిజన్ ల ప్రశంసలు



**హైదరాబాద్, ఆగస్టు 22,( సమయం న్యూస్).:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ముమ్మరంగా రోడ్ సేఫ్టీ డ్రైవ్ పనులు ముమ్మరంగా సాగుతున్నారు.ఇప్పటివరకు ఈ డ్రైవ్ లో భాగంగా ఇంజనీరింగ్ విభాగం గుర్తించిన 12696 గుంతలకు గాను నేటి వరకు 9,899 గుంతలను పూడ్చింది. అలాగే దెబ్బతిన్న 506 క్యాచ్ పిట్ లకు మరమ్మతులు చేపట్టింది.దెబ్బతిన్న 287 క్యాచ్ పిట్ కవర్లను తొలగించి కొత్త వాటిని అమర్చారు. 7 సెంట్రల్ మీడియన్ మరమ్మతులు చేపట్టారు.సత్వర స్పందన... నెటిజన్ ల ప్రశంసగ్రేటర్ లో వర్షాలు తగ్గుముఖం పట్టడం,పండుగలకు సమయం దగ్గర పడడంతో దెబ్బతిన్న రోడ్ల పునరుద్ధరణ కు జీహెచ్ఎంసీ యుద్ధ ప్రాతిపదికన పని చేస్తుంది. నగర అంతర్గత రోడ్లతోపాటు గ్రేటర్ పరిధిలోని జాతీయ రహదారుల మరమ్మత్తు పనులను కూడా జిహెచ్ఎంసి చేపడుతుంది. పనుల పురోగతినిలికమిషనర్ ఆర్ వి కర్ణన్‌లి ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ.. పనులు వేగంగా జరిగేలా అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్నారు.రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి నగర ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులకు జీహెచ్ఎంసీ వేగంగా స్పందిస్తుంది.హైటెక్ ఆర్ఓబీ ఫ్లైఓవర్ రోడ్డు మార్గంలో ఉన్న పెద్ద గుంతలకు పూడ్చి వాహనాల రాకపోకలు సజావుగా జరిగేలా చూడాలనీ సామాజిక మాధ్యమాల వేదికగా జీహెచ్ఎంసీ అధికారులను కోరుతూ .. గుంతల ఫోటోలను పోస్ట్ చేశారు. ఐటీ కారిడార్‌లోని ఈ కీలక మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, రహదారి భద్రత సమస్యలను పరిగణనలోకి తీసుకున్న జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ బృందాలు గుంతలను పూడ్చి, కొత్త రహదారి వేసింది.రోడ్డు మరమ్మతుల ఫిర్యాదుల పై స్పందించిన జీహెచ్ఎంసీ నీ సామాజిక మాధ్యమాల వేదికగా నెటిజన్ లు ప్రశంసించారు.కావలి చంద్రకాంత్ శుక్రవారం సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ –హైటెక్ ఆర్ఓబీ ఫ్లైఓవర్ మార్గంలో పెద్ద పెద్ద గుంతలు పూడ్చి కొత్త రహదారి వేసిన జీహెచ్ఎంసీకి ధన్యవాదాలు. దీని వలన ప్రయాణికులు సురక్షితంగా, సులభంగా, వేగంగా రాకపోకలు సాగుతాయి" అని పేర్కొన్నారు.జీహెచ్ఎంసీ, కమిషనర్ ఆర్ వి కర్ణన్ ను ట్యాగ్ చేశాడు.అంతర్గత రోడ్లు మరమ్మత్తులు , పరిరక్షణ, రవాణా భద్రతకు జీహెచ్ఎంసీ ఇస్తున్న ప్రాధాన్యతను మరోసారి తెలియజేసినట్లు అయ్యిం

# ఈశా గ్రామోత్సవం: గ్రామీణ భారత క్రీడా స్ఫూర్తి ఇంకా సంస్కృతి ఉత్సవం

**మెదక్ ఆగస్టు22( సమయం న్యూస్).:** ఈశా ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న, దక్షిణ భారత దేశంలోనే అతిపెద్ద క్రీడా ఉత్సవం మన మెదక్ లో ఆగస్టు 23 % 24 తేదీలలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల లో జరగనుంది. ఈ కార్యక్రమంలో పురుషుల వాలీబాల్, మహిళల త్రోబాల్ పోటీలలో తమ జట్లను ఉచితంగా నమోదు చేసుకుని పాల్గొనవచ్చు. గెలిచిన మొదటి నాలుగు జట్లకు నగదు బహుమతి కూడా ఉంటుంది. పోటీలను వీక్షించడానికి వచ్చే ప్రజలు కూడా సరదా ఆటలు ఆడుతూ వేడుకలో పాల్గొనవచ్చు. ఈ కార్యక్రమానికి అతిథులుగా శ్రీ ఎ. మహేందర్ గారు, అదనపు పోలీసు సూపరింటెండెంట్,మెదక్, శ్రీమతి మాధవి గారు, నోడల్ అధికారి, బోర్డ్ ఆఫ్ ఇంటెర్మీడియట్, మెదక్ మరియు శ్రీ వై..దామోదర్ రెడ్డి గారు DYSO, మెదక్ హాజరు కానున్నారు. 2004లో సద్గురు ప్రారంభించిన క్రీడా వేడుక - ఈశా గ్రామోత్సవం ప్రధాన లక్ష్యం గ్రామీణ భారత స్ఫూర్తిని పునరుజ్జీవింపజేయడం. అందుకు క్రీడలను మాధ్యమంగా ఎంచుకున్నారు. జట్టులోని ఆటగాళ్లందరూ ఒకే గ్రామానికి చెందినవారు కావడం గ్రామోత్సవానికి ఉన్న ప్రత్యేకత. ఈ టోర్నమెంట్ ప్రొఫెషనల్ ఆటగాళ్ల కోసం కాదు, ప్రతి ఒక్కరినీ ఆటలలో ప్రోత్సహించే వేదిక ఇది. సామాజిక స్పృహ ఇంకా ఆరోగ్యకరమైన పోటీ భావనను



పెంచడమే లక్ష్యంగా ఈ క్రీడా కార్యక్రమాన్ని ప్రత్యేకంగా రూపొందించారు. గ్రామీణ ఆటలు, కళ, నృత్యం, నాటకం, సంగీతం వంటి విలక్షణమైన స్థానిక గ్రామీణ భారతదేశ సంస్కృతుల పునరుద్ధరణ ఇందులో మరో ముఖ్యమైన అంశం.

**విభాగాలు:**పురుషులకు వాలీబాల్,మహిళలకు త్రోబాల్ గ్రామీణ ఆటలు ,సాంప్రదాయ కళలుఈశా గ్రామోత్సవంలో ఇప్పటివరకు 8,412 జట్లు, 1,00,167 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.తెలంగాణాలో 10 జిల్లాలలో ఈ పోటిలు నిర్వహిస్తున్నారు. మెదక్, జగిత్యాల, జనగాం, ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ, నిజామాబాద్, సిద్దిపేట, సంగారెడ్డి, వరంగల్ జిల్లాలలో ఈ పోటీలు జరగనున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 21 వరకు క్లస్టర్, డివిజనల్ % ఫైనల్ - 3 దశల్లో మ్యాచ్‌లు నిర్వహిస్తున్నాం. ప్రతీ స్థాయిలో మొదటి నాలుగు స్థానాల్లో నిలిచిన జెట్లకు మెరిట్ సర్టిఫికెట్ మరియు నగదు బహుమానం ఉంటుంది, అలాగే మొదటి రెండు జట్లకు ఈశా రిజువినేషన్ ట్రోఫీ కూడా ఉంటుంది.సద్గురు ఇంకా వేలాది మంది సమక్షంలో ఫైనల్ ఈవెంట్ ఈ ఏడాది సెప్టెంబర్ 21న ఈశా యోగా సెంటర్, కోయంబత్తూరులోని ఆదియోగి వద్ద జరగనుంది.విజేత జట్లకు నగదు బహుమతులు - వాలీబాల్ (పురుషులు): రూ. 5 లక్షలు, త్రోబాల్ (మహిళలు): రూ. 5 లక్షలు. మొత్తంగా కోటి రూపాయలకు పైగా నగదు బహుమతులను అందజేస్తున్నాము. మరింత సమాచారం కోసం:శిరీష్ 9966732612, వేదేశ్వర్ 8309211806

# రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడు




## జట్టుకు ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టత ఉంది


## భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్

టీం ఇండియా స్టార్ ఆటగాడు రోహిత్ శర్మ టీ20, టెస్ట్ క్రికెట్ నుండి రిటైర్ అయ్యాడు. దీని కారణంగా, అతను ఇకపై ఒకే ఫార్మాట్‌లో, అంటే వన్డేలో మాత్రమే ఆడుతున్నట్లు కనిపిస్తుంది. ఈ ఫార్మాట్ కెప్టెన్సీ కూడా అతనికి దగ్గరగా ఉంది. కానీ ప్రస్తుతం, రోహిత్ వన్డే క్రికెట్ నుండి రిటైర్ కావాల్సి వస్తుందని నివేదికలు వస్తున్నాయి. దాంతో వన్డేల్లో కూడా కొత్త కెప్టెన్ అన్వేషణలో బీసీసీఐ పడింది. శ్రేయస్ అయ్యర్‌ను వన్డే కెప్టెన్ అంటూ పేర్కొంటున్నారు. ఈ చర్చ సందర్భంగా, భారత లెజెండ్ రోహిత్ శర్మ కెప్టెన్సీపై పెద్ద ప్రకటన చేశాడు. దీని కారణంగా, ఇప్పుడు రోహిత్ శర్మ 2027 వన్డే ప్రపంచ కప్ వరకు కొనసాగుతారని చర్చ జరుగుతోంది.

నిజానికి, ఈ లెజెండ్ మరెవరో కాదు, భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్. రోహిత్ శర్మతో కలిసి పనిచేసిన తన అనుభవాన్ని రాహుల్ ద్రవిడ్ పంచుకున్నారు. ఆర్ అశ్విన్ యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ, రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతూ, 'ఇది నిజంగా చాలా బాగుంది. అన్నింటికంటే ముందు, రోహిత్ జట్టు గురించి చాలా శ్రద్ధ వహిస్తాడని నేను ఎప్పుడూ భావించాను. మొదటి రోజు నుండి, జట్టును ఎలా నడపాలి మరియు అతనికి ఏది ముఖ్యమో అతనికి చాలా స్పష్టంగా ఉంది. కెప్టెన్ మరియు కోచ్ మధ్య ఏదైనా సంబంధంలో, ముఖ్యంగా నేను కోచ్ చేసే విధానంలో ఇది చాలా ముఖ్యం.జట్టు కెప్టెన్‌దేనని మరియు అతని మార్గంలో నడపబడాలని రాహుల్ ద్రవిడ్ నమ్ముతాడు. అతను ఇలా అన్నాడు, "జట్టు కెప్టెన్‌దేనని నేను ఎప్పుడూ నమ్ముతాను. నేను ఒక ఆటగాడిని మరియు కెప్టెన్‌ని కూడా కానీ కెప్టెన్ అతను వెళ్లాలనుకునే దిశలో నడిపించాలి. మీరు అతనికి మద్దతు ఇవ్వాలి మరియు ఇందులో అతనికి సహాయం చేయాలి."రోహిత్ 2007లో అంతర్జాతీయంగా అరంగేట్రం చేసి 2021లో రెగ్యులర్ కెప్టెన్ అయ్యాడు. రోహిత్ తన అనుభవం నుండి చాలా ప్రయోజనం పొందాడని ద్రవిడ్ నమ్ముతాడు. ముఖ్యమైన విషయాలను అర్థం చేసుకోవడానికి కెప్టెన్‌కు మీరు సహాయం చేయాలి. కానీ రోహిత్ విషయంలో, అతను జట్టు నుండి ఏమి కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలాంటి వాతావరణాన్ని కోరుకుంటున్నాడో, అతను ఎలా నిర్వహించాలనుకుంటున్నాడో అతనికి చాలా స్పష్టంగా ఉందని నేను భావించాను. "అతనికి సంవత్సరాల అనుభవం ఉంది మరియు అది సహాయపడింది" అని రాహుల్ ద్రవిడ్ అన్నారు. ఇంతలో, రోహిత్ శర్మ కెప్టెన్సీ గురించి రాహుల్ ద్రవిడ్ మాట్లాడుతున్న వైపు ఏమిటంటే, ఏక్తా ఖచ్చితంగా వన్డే కెప్టెన్‌గా ఉంటాడు. సెలెక్టర్లు కూడా ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తారు. 2021 చివరిలో రాహుల్ ద్రవిడ్ భారత జట్టుకు ప్రధాన కోచ్ అయ్యాడు. ఆ సమయంలో, రోహిత్ శర్మకు వన్డే మరియు టి 20 జట్ల కెప్టెన్సీ కూడా ఇవ్వబడింది. కొన్ని నెలల తర్వాత, రోహిత్ టెస్ట్ జట్టుకు కూడా కెప్టెన్ అయ్యాడు. రాహుల్ ద్రవిడ్ మరియు రోహిత్ శర్మ జంట 2024లో 11 సంవత్సరాల తర్వాత భారతదేశానికి ఐసిసి ట్రోఫీని తెచ్చిపెట్టింది. భారతదేశం దక్షిణాఫ్రికాను ఓడించి టి 20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. ప్రపంచ కప్ తర్వాత ద్రవిడ్ పదవీకాలం ముగిసింది.

# పాక్‌తో ఆడితే తప్పేంటి..?

## అభిమానులపై సునీల్ గవాస్కర్ ఆగ్రహం



ఆసియా కప్ 2025లో భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై ఆటగాళ్లను విమర్శిస్తున్న వారిపై భారత క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్రంగా స్పందించారు. ఈ టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుంచి 28 వరకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ)లో జరగనుంది. భారత్ తమ తొలి మ్యాచ్‌ను సెప్టెంబర్ 10న యూఏఈతో, ఆ తర్వాత సెప్టెంబర్ 14న పాకిస్థాన్‌తో ఆడనుంది. గవాస్కర్ మాట్లాడుతూ, "ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆటగాళ్లను ఎందుకు విమర్శించాలి లేదా వ్యాఖ్యలు చేయాలి? ఆటగాళ్లు బీసీసీఐతో ఒప్పందం కలిగి ఉన్నారు. భారత ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తారు. అన్నీ వారి చేతిలోనే ఉన్నాయి," అని అన్నారు. ఆటగాళ్లు ఈ విషయంలో నిస్సహాయంగా ఉన్నారని, వారు ఆసియా కప్ కోసం ఎంపికైనందున, ప్రభుత్వం ఆడమని చెబితే ఆడతారని, లేకపోతే బీసీసీఐ సూచనల మేరకు వ్యవహరిస్తారని ఆయన స్పష్టం చేశారు. పాకిస్థాన్‌తో జరిగే మ్యాచ్‌లపై ఇటీవల జరిగిన భారత్-పాకిస్థాన్ ద్వైపాక్షిక సంబంధాల తీవ్రత వల్ల వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో, గవాస్కర్ ఆటగాళ్లను రక్షిస్తూ, వారు కేవలం బీసీసీఐ, ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తారని, వారిపై విమర్శలు సరికాదని పేర్కొన్నారు.ఈ టోర్నమెంట్‌లో ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విభజించబడ్డాయి, భారత్ మరియు పాకిస్థాన్ ఒకే గ్రూప్‌లో ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు క్రికెట్ అభిమానుల్లో ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. ముఖ్యంగా భారత్-పాకిస్థాన్ మధ్య జరిగే పోరు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ జట్లు గ్రూప్ 'ఎ'లో ఉండగా.. అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, హాంకాంగ్ జట్లు గ్రూప్ 'బి'లో ఉన్నాయి. గ్రూప్ దశ అనంతరం రెండు గ్రూపుల్లోనూ టాప్ 2లో నిలిచిన నాలుగు జట్లు సూపర్ 4కు చేరుకుంటాయి. ఇక సూపర్ 4లో ప్రతి జట్టు కూడా మిగిలిన 3 జట్లతో ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. టాప్ 2లో నిలిచిన రెండు జట్లు ఫైనల్స్‌కు చేరుకుంటాయి. ఫైనల్ పోరు సెప్టెంబర్ 28న జరుగుంది.అన్నీ అనుకున్నట్లు జరిగితే భారత్, పాకిస్తాన్ జట్ల మధ్య హ్యాట్రిక్ మ్యాచ్‌లు జరిగే అవకాశం ఉంది. సెప్టెంబర్ 14న గ్రూప్ దశలో ఒక మ్యాచ్ జరగనుంది. సూపర్ 4కు భారత్, పాకిస్తాన్ క్వాలిఫై అయితే అక్కడ మరోసారి ఇరు జట్లు తలపడనున్నాయి. ఇక ఫైనల్స్ కు చేరితే.. మరోసారి టైటిల్ పోరు మ్యాచ్‌లోనూ భారత్,పాక్ సమరం జరిగే అవకాశం ఉంటుంది.

# ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ మూడుసార్లు తలపడే అవకాశం




ఆసియా కప్ సెప్టెంబర్ 9న ప్రారంభం కానుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభానికి కొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఆసియా కప్ కోసం భారత్ కూడా టీమ్ ఇండియాను ప్రకటించింది. అయితే ఈసారి భారత్, పాకిస్తాన్ మధ్య అతిపెద్ద మ్యాచ్ చూడవచ్చు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఇది మొదటి క్రికెట్ మ్యాచ్. ఆసియా కప్‌లో భారత్, పాకిస్తాన్ జట్లు మూడుసార్లు తలపడే అవకాశం ఉంది. ఆసియా కప్‌లో టీమ్ ఇండియా తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 10న యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ జట్టుతో ఆడనుంది. అదే సమయంలో పాకిస్తాన్ తన మొదటి మ్యాచ్ సెప్టెంబర్ 12న ఒమాన్‌తో ఆడనుంది. అయితే, సెప్టెంబర్ 14న జరిగే మ్యాచ్‌పై అందరి దృష్టి ఉంటుంది, ఎందుకంటే ఈ రోజున భారత్, పాకిస్తాన్ మధ్య మ్యాచ్ జరగనుంది. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత మొదటి క్రికెట్ మ్యాచ్ ఇది. ఈ మ్యాచ్ దుబాయ్ క్రికెట్ స్టేడియంలో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం, భారత్-పాక్ మధ్య ఈ మ్యాచ్ సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది. ఆసియా కప్‌లో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్ Aలో భారత్, పాకిస్తాన్, ఒమన్, యూఏఈ ఉన్నాయి. గ్రూప్ Bలో ఆఫ్ఘనిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, హాంకాంగ్ చైనా ఉన్నాయి. ఈ రెండు గ్రూపుల నుంచి 2-2 జట్లు సూపర్ 4కి చేరుకుంటాయి. గ్రూప్ A నుంచి భారత్, పాకిస్తాన్ అర్హత సాధిస్తే, సూపర్-4లో మరోసారి రెండు జట్ల మధ్య పోటీని చూడవచ్చు. భారత్, పాకిస్తాన్ మధ్య ఈ మ్యాచ్ దుబాయ్ లేదా అబుదాబిలో ఆడవచ్చు, ఇది భారత కాలమానం ప్రకారం సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.సూపర్-4లో మెరుగైన ప్రదర్శన తర్వాత, ఫైనల్‌కు భారత్, పాకిస్తాన్ జట్లు అర్హత సాధిస్తే, ఆసియా కప్ 2025లోనే ఈ రెండు జట్ల మధ్య మూడోసారి పోటీని చూడవచ్చు. ఆసియా కప్ ఫైనల్ మ్యాచ్ సెప్టెంబర్ 28న దుబాయ్‌లో జరుగుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ ఫైనల్ మ్యాచ్ కూడా సాయంత్రం 7:30 గంటలకు ప్రారంభమవుతుంది.

**ఆసియా కప్ కోసం భారత జట్టు**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), శివం దూబే, అక్షర్ పటేల్, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా మరియు రింకు సింగ్.

**ఆసియా కప్ కోసం పాకిస్తాన్ జట్టు**

సల్మాన్ ఆగా (కెప్టెన్), అబ్రార్ అహ్మద్, ఫహీమ్ అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖుష్దిల్ షా, మహ్మద్ హారిస్ (వికెట్ కీపర్), హారిస్ రౌఫ్, హసన్ అలీ, హసన్ నవాజ్, హుస్సేన్ తలత్, మహ్మద్ నవాజ్, మహ్మద్ వసీం, సాహిబ్‌జాదా ఫర్హాన్, సామ్ అయూబ్, సల్మాన్ మిర్జా, షాహీన్ అఫ్రిది మరియు సుఫియాన్ ముఖీమ్.

# ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు ఐపీఎల్‌పై ప్రభావం చూపుతుందా?




లోక్‌సభలో 'ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు' ఆమోదం పొందింది. ఇది ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను పూర్తిగా క్లోజ్ చేయవచ్చు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ భారతీయ క్రికెట్‌లో చాలా ప్రజాదరణ పొందింది. అయితే ప్రజలను ఆర్థికంగా దెబ్బతీస్తున్న గేమ్‌లు, బెట్టింగ్ యాప్‌లను పూర్తిగా నిషేదించనున్నారు. ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లకు అనుమతి లభించింది, కానీ బెట్టింగ్‌కు వ్యతిరేకంగా కఠిన చర్యలు తీసుకుంటారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు లక్ష్యం డిజిటల్ గేమింగ్ రంగానికి చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను సిద్ధం చేయడం. ఆటగాళ్ల ఆర్థిక ప్రయోజనాలు కాపాడటం. క్రీడా ప్రపంచానికి చెందిన నిపుణులు దీని ఫలితాలపై సందేహం వ్యక్తం చేశారు. భారతదేశంలో క్రికెట్ చాలా ప్రసిద్ధి చెందిందని, భారత క్రికెట్, దాని సంస్థలకు స్పాన్సర్‌లకు లోటు ఉండదని నివేదికలు చెబుతున్నాయి. ఈ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు కారణం వ్యక్తిగత ఫాంటసీ గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లను స్పాన్సర్ చేయడానికి అనుమతి లేకపోవడం పెద్ద దెబ్బగా చెబుతున్నారు. నివేదికలో, డబ్బును చెల్లించే ఏదైనా ఫాంటసీ గేమ్ అప్లికేషన్ ప్రకటనను మనం చూడగలమా? ఆటగాడికి ఇలాంటి ప్రకటన కోసం డబ్బు లభించినట్లయితే, డబ్బు చెల్లించి ఆడే గేమ్‌లను ప్రమోట్ చేస్తారా? అనేది అనుమానంగా ఉంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ అధికారిక ఫాంటసీ స్పోర్ట్స్ భాగస్వామి 'డ్రీమ్11', ఇది ఆన్‌లైన్ గేమింగ్ ప్లాట్‌ఫారమ్ 'మై 11 సర్కిల్'తో కొత్త ఒప్పందం కుదుర్చుకుంది. భారత క్రికెట్ జట్టు టైటిల్ స్పాన్సర్‌ను డ్రీమ్11 దాదాపు 44 మిలియన్ డాలర్లు (సుమారు 358 కోట్ల రూపాయలు)కి తీసుకుంది. అదే సమయంలో, ఐపీఎల్ ఫాంటసీ గేమింగ్ హక్కులను 'మై 11సర్కిల్'5 సంవత్సరాలకు 628 కోట్ల రూపాయలకు (సుమారు 125 కోట్ల రూపాయలు) కొనుగోలు చేసింది. దీనితో పాటు, భారతదేశంలోని టాప్ క్రికెటర్లు (మాజీ క్రికెటర్లు, ప్రస్తుతం ఆడుతున్న క్రికెటర్లు) కూడా గేమింగ్ ప్లాట్‌ఫారమ్‌లతో వ్యక్తిగత ఒప్పందాలు చేసుకున్నారు.ఆన్‌లైన్ మనీ గేమింగ్‌ను అందించడం లేదా వాటిని సులభతరం చేయడంపై 3 సంవత్సరాల జైలు లేదా 1 కోటి రూపాయల జరిమానా విధించవచ్చు. ఇందులో ఈ-స్పోర్ట్స్, సోషల్ గేమ్‌లపై నిషేధం లేదు. అయితే, ఇందులో ఎలాంటి డబ్బు లావాదేవీలు ఉండకూడదు. యువత భద్రత, మానసిక ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని తీసుకువచ్చామని ప్రభుత్వం తెలిపింది.

# సొంతగడ్డపై ఆస్ట్రేలియాకు ఘోర పరాభావం

## మూడు వన్డేల సిరీస్ 2-0తో కోల్పోయిన ఆసీస్

## 84 పరుగుల తేడాతో సౌతాఫ్రికా ఘనవిజయం



సొంతగడ్డపై ఆస్ట్రేలియా జట్టుకు ఘోర పరాభావం ఎదురైంది. సౌతాఫ్రికాతో మూడు వన్డేల సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2-0తో ఆసీస్ కోల్పోయింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో సౌతాఫ్రికా 84 పరుగుల తేడాతో ఆసీస్‌ను చిత్తు చేసింది. బ్యాటింగ్‌లో మాథ్యూ బ్రీట్జ్‌కే, ట్రిస్టన్ స్టబ్స్ రాణించగా.. బౌలింగ్‌లో లుంగి ఎంగిడి ఆసీస్ పతనాన్ని శాసించాడు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా 49.1 ఓవర్లలో 277 పరుగులు చేసింది. మాథ్యూ బ్రీట్జ్‌కే(78 బంతుల్లో 8 ఫోర్లు, 2 సిక్స్‌లతో 88), ట్రిస్టన్ స్టబ్స్(87 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 74)హాఫ్ సెంచరీలతో రాణించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ఆడమ్ జంపా(3/63) మూడు వికెట్లు తీయగా.. నాథన్ ఎల్లిస్(2/46), మార్నస్ లబుషేన్(2/19) రెండేసి వికెట్లు పడగొట్టారు. జోష్ హజెల్ వుడ్ ఓ వికెట్ తీసాడు. అనంతరం ఆస్ట్రేలియా 37.4 ఓవర్లలో 193 పరుగులకే ఆలౌటైంది. జోష్ ఇంగ్లీస్(74 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లతో 87) హాఫ్ సెంచరీతో రాణించగా.. మిగతా బ్యాటర్లు విఫలమయ్యారు. సౌతాఫ్రికా బౌలర్లలో లుంగి ఎంగిడి(5/42) ఐదు వికెట్లు తీయగా.. నండ్రే బర్గర్(2/23), సేనరన్ ముత్తుసామీ(2/30) రెండేసి వికెట్లు పడగొట్టారు. తొలి వన్డేలోనూ ఆసీస్ 84 పరుగులతో చిత్తయ్యింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ ఆస్ట్రేలియా బ్యాటర్లు విఫలమయ్యారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే ఆదివారం జరగనుంది.




# మన శంకర వరప్రసాద్ టైటిల్ ఖరారు

## వెంకటేశ్ వాయిస్‌తో విడుదల



మెగా157 । మెగాస్టార్ చిరంజీవి అభిమానులకు 2025 పుట్టినరోజు మరపురాని వేడుకగా మారబోతోంది. ఫ్యాన్స్ ఆశించినట్లుగానే క్రేజీ అప్‌డేట్స్ వరుసబెట్టి వచ్చేస్తున్నాయి. మెగా అభిమానులు మాత్రమే కాదు, సినీ ప్రేక్షకులంతా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిరంజీవి - అనిల్ రావిపూడి సినిమా -టైటిల్, గ్లింప్స్ ఎట్టకేలకి విడుదలైంది.చిరంజీవి -అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో రూపొందుతోన్న సినిమా -టైటిల్‌ను అధికారికంగా ఖరారు చేశారు. 'మన శంకర వరప్రసాద్ గారు అనే -టైటిల్ కొద్ది రోజులుగా ఫిల్మ్ నగర్‌లో చక్కర్లు కొడుతుండగా, అదే -టైటిల్‌ని అఫీషియల్‌గా ప్రకటించారు. ఈ -టైటిల్‌ను విక్టరీ వెంకటేష్ వాయిస్ ఓవర్‌తో అందించడం స్పెషల్ హైలైట్. చిరంజీవి, వెంకటేష్ మధ్య మంచి స్నేహబంధం ఉండటంతో, ఈ ప్రాజెక్ట్‌లో వెంకీ కీలక పాత్రలో కనిపించనున్నారు. గ్లింప్స్ లో చిరంజీవి సూట్ ధరించి సిగరెట్ తాగుకుంటూ అలా వస్తుండడం చూసి ఫ్యాన్స్ ఆనందం అంతా ఇంతా కాదు. చివరిలో గుర్రం పట్టుకొని నడుచుకుంటూ వచ్చే షాట్ కూడా అదిరిపోయింది. ఇక మన శంకర వర ప్రసాద్ గారు పండక్కి వస్తున్నారు అంటూ వెంకీ చెప్పడం మరో హైలైట్ అయింది. ఈ సినిమా 2026 సంక్రాంతికి థియేటర్లలోకి రాబోతోంది. గతంలో అనిల్ - వెంకటేష్ కాంబినేషన్‌లో వచ్చిన ఎఫ్2, ఎఫ్3 వంటి హిట్ కామెడీ ఎంటర్-టైనర్లు సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన నేపథ్యం చూస్తే, ఈసారి కూడా అదే మ్యాజిక్ రిపీట్ కావొచ్చన్న అంచనాలు బలపడుతున్నాయి. చిరంజీవి నటిస్తున్న ఫ్యాంటసీ డ్రామా 'విశ్వంభర' నుంచి గ్లింప్స్ ఇప్పటికే రిలీజ్ కాగా, ఇది అలరించింది. ఈ చిత్రం 2026 వేసవిలో థియేటర్లలోకి వచ్చే అవకాశముంది. ఇక ఈ రోజు సాయంత్రం చిరంజీవి - బాబీ కొల్లి కాంబోలో మరో కొత్త సినిమా అనౌన్స్‌మెంట్ ఉంటు-ంది. 'వాల్తేరు వీరయ్య' తరహాలోనే మాస్ మజా ఉన్న సినిమా ఉండబోతుందని సమాచారం. ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించనుంది.



# సమంతతో 200 కోట్ల ఎక్స్ పెరిమెంట్..?

సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఈమధ్యనే తన 15 ఏళ్ల సినీ వసంతాలను పూర్తి చేసుకుంది. ఇన్నేళ్ల జర్నీలో సమంత ఎంతోమంది అభిమానులను సంపాదించుకుంది. ఇలా వచ్చి అలా కనుమరుగయ్యే హీరోయిన్స్ ఉన్న ఈ టైం లో ఏమాయ చేసావే సినిమాతో పరిచయమై తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంది అమ్మడు. కెరీర్ లో స్టార్ క్రేజ్ ని త్వరగానే అందుకుంది సమంత. తొలి సినిమా హిట్ ఆ తర్వాత రాజమౌళి దృష్టిలో పడి ఈగ ఛాన్స్ రావడం. అది కూడా సూపర్ హిట్ అవ్వడం మహేష్, ఎన్ టీ ఆర్ ఇలా స్టార్స్ తో నటించడంతో అమ్మడి రేంజ్ మరింత పెరిగింది. తెలుగులో స్టార్ అయిన సమంత అటు తమిళ్ లో కూడా అదే రేంజ్ ఫాం కొనసాగించింది. అక్కడ కూడా స్టార్స్ తో కలిసి జత కట్టి సత్తా చాటింది సమంత. ఐతే ప్రతి హీరోయిన్ కి కెరీర్ లో కొంత బ్యాడ్ టైం నడుస్తుంది. ఆ టైం ని కూడా చాలా సమర్ధవంతంగా ఫేస్ చేసింది సమంత. ఇక పర్సనల్, ప్రొఫెషనల్ లైఫ్ లో ఇబ్బందులు ఆమెను మరింత వెనక్కి నెట్టాయి. మయోసైటిస్ వల్ల సమంత దాదాపు రెండేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో ఖుషి సినిమా చేసిన సమంత ఆ తర్వాత మరో సినిమాకు సైన్ చేయలేదు. ఐతే ఆఫ్టర్ లాంగ్ టైం సమంత శుభం సినిమాలో క్యామియో రోల్ చేసింది. ఐతే అది కూడా తన సొంత ప్రొడక్షన్ లో సినిమా కాబట్టే ఆ మూవీలో నటించింది. సమంత ఎప్పుడు వెనకపడ్డా కూడా దానికి డబుల్ ఫోర్స్ తో మళ్లీ ముందుకొస్తుంది. ఈమధ్యనే సిటాడెల్ సీరీస్ తో బాలీవుడ్ ఆడియన్స్ ని అలరించిన సమంత. నెక్స్ట్ రాజ్ అండ్ డీకే చేస్తున్న 200 కోట్ల ప్రాజెక్ట్ లో నటిస్తుందని తెలుస్తుంది. రాజ్ అండ్ డీకే తో సమంత కాంబినేషన్ లో ఫ్యామిలీ మ్యాన్ 2, సిటాడెల్ సీరీస్ లు వచ్చాయి. ఈ క్రమంలోనే ఆ దర్శక ద్వయం నెక్స్ట్ రక్త్ బ్రహ్మాండ్ అంటూ ఒక సీరీస్ ని చేస్తున్నారు. నెట్ ఫ్లిక్స్ నిర్మిస్తున్న ఈ వెబ్ సీరీస్ 200 కోట్ల బడ్జెట్ తో భారీగా ఉండబోతుందట. ఇందులో సమంత లీడ్ రోల్ లో నటిస్తుంది. సమంతతో అంత బడ్జెట్ తో సీరీస్ అంటే రిస్క్ అనే చెప్పొచ్చు. కానీ సబ్జెక్ట్ మీద ఉన్న కాన్ ఫిడెన్స్ తో ముందుకెళ్తున్నారట. త్వరలోనే ఈ సీరీస్ కు సంబందించిన అప్డేట్ బయటకు వస్తుంది. సమంత తెలుగు సినిమాలు చేయకపోవడంతో ఆమె తెలుగు ఫ్యాన్స్ కాస్త అప్సెట్ లో ఉన్నా కూడా అమ్మడు బాలీవుడ్ లో చేస్తున్న సినిమాల పట్ల సంతృప్తిగా ఉన్నారు..

# అనుష్క.. భలే ఛాన్సులే



తెలుగులో హీరోలతో సమానంగా స్టార్ ఇమేజ్, మార్కెట్ సంపాదించిన కథానాయికల్లో అనుష్క ఒకరు. అరుంధతి, రుద్రమదేవి, భాగమతి లాంటి లేడీ ఓరియెంటెడ్ సినిమాలతో ఆమె రేపిన సంచలనాల గురించి ఎంత చెప్పినా తక్కువే. ఐతే 'బాహుబలి' తర్వాత అనుష్క ఇంతకుముందులా రెగ్యులర్‌గా సినిమాలు చేయట్లేదు. కొన్నేళ్ల గ్యాప్ తర్వాత 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' చిత్రంతో పలకరించిన ఆమెకు మంచి విజయమే దక్కింది. కానీ మళ్లీ గ్యాప్ తప్పలేదు. ఇప్పుడు ఆమె నుంచి 'ఘాటి' అనే ఇంటెన్స్ మూవీ రాబోతోంది. విలక్షణ దర్శకుడు క్రిష్ డైరెక్ట్ చేసిన చిత్రమిది. ఈ సినిమా ఎప్పుడో ర్షావాల్సింది. ఆలస్యమై సెప్టెంబరు 5న ప్రేక్షకులను పలకరించడానికి సిద్ధమైంది. ఐతే కొంచెం లేటైనప్పటికీ.. ఈ సినిమాకు మంచి టైమింగే కుదిరింది. 'మిరాయ్' లాంటి క్రేజీ మూవీతో పోటీ పడాల్సిన సినిమాకు కాస్తా సోలో డేట్ ఖరారైంది. సెప్టెంబరు 5కే అనుకున్న 'మిరాయ్' వాయిదా పడిపోయింది. అధికారిక ప్రకటన రావాల్సి ఉన్నా.. ఈ సినిమా పోటీ నుంచి తప్పుకుందన్నది స్పష్టం. ముందు వారం రావాల్సిన మాస్ రాజా రవితేజ చిత్రం 'మాస్ జాతర' కూడా వాయిదా పడింది. ఇండిపెండెన్స్ డే వీకెండ్ చిత్రాలు వార్-2, కూలీ ఆల్రెడీ డౌన్ అయిపోయాయి. 'ఘాటి' వచ్చే సమయానికి బాక్సాఫీస్ ఖాళీగా ఉ ంటుంది. ఇంత అనుకూల వాతావరణం 'ఘాటి'కి బ్బాగా ప్లస్ అవుతుందనడంలో సందేహం లేదు. ట్రైలర్ చూస్తే 'ఘాటి' బలమైన కంటెంట్ ఉన్న సినిమాలాగే కనిపిస్తోంది. క్రిష్ దర్శకత్వ ప్రతిభకు, అనుష్క స్టార్ పవర్ తోడైతే.. ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేయడానికి అవకాశముంది. మరి ఈ గోల్డెన్ ఛాన్స్‌ను 'ఘాటి' ఎంతమేర ఉపయోగించుకుంటుందో చూడాలి.

# సరదాగా సాగిన.. పరదా మూవీ



చాలా రోజుల తర్వాత తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చిన మరో నాయికా ప్రధానమైన చిత్రం 'పరదా' . కమర్షియల్ సినిమాల్లో సగటు- హీరోయిన్‌గా, పక్కింటి అమ్మాయిగానే కనిపించిన అనుపమ పరమేశ్వరన్ ఇందులో ప్రధాన పాత్రధారి. యువ దర్శకుడు ప్రవీణ్ కండ్రేగుల ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. పడతి అనే ఓ కల్పితమైన ఊరు నేపథ్యంలో సాగే కథ ఇది. అక్కడ ప్రతి యువతీ పరదా కప్పుకొనే తిరగాలనేది ఆచారం. పరదా తీసినట్టు- రుజువైతే మాత్రం గ్రామ దేవత జ్వాలమ్మ ముందు ఆత్మార్పణ చేసుకోవాల్సి ఉ ంటుంది. అనాదిగా వస్తున్న ఆ ఆచారాన్ని కొనసాగిస్తున్న ఊరి యువతి సుబ్బు (అనుపమ పరమేశ్వరన్) ఊహించని రీతిలో చిక్కుల్లో పడుతుంది. పరదా లేని ఆమె ఫొటో బయటకి రావడమే అందుకు కారణం. తాను ఆచారాన్ని తప్పులేదని వేడుకున్నా... ఆత్మార్పణ చేసుకోవాల్సిందే అని ఊరి ప్రజలు తీర్మానం చేస్తారు. ఒక పక్క తాను మనసిచ్చిన రాజేశ్ (రాగ్ మయూర్)తో నిశ్చితార్థానికి సిద్ధం అవుతుండగానే ఇదంతా జరుగుతుంది. ఆచారం ప్రకారం ప్రాణాలైనా వదలాలి, లేదంటే తప్పు చేయలేదనైనా నిరూపించుకోవాలని కోరతారు ఊరి ప్రజలు. దాంతో సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకోవడం కోసం ధర్మశాలకి పయనం కావాల్సి వస్తుంది. ఆ ప్రయాణం ఎలా సాగింది? తనకి తోడుగా నిలిచిన రత్న (సంగీ), అమిష్ట (దర్శన రాజేంద్రన్) ఎవరు? ఇంతకీ పరదా లేని సుబ్బు ఫొటో ఎలా బయటికొచ్చింది? పడతి అనే ఊరు అనుసరిస్తున్న కఠినమైన ఆ కట్టుబాటు- వెనక చరిత్ర ఏమిటి?సుబ్బు తాను తప్పు చేయలేదని నిరూపించుకుందా లేదా అన్నకథలో సాగిందీ సినిమా. అప్పుడప్పుడూ కొత్త కథలు అరుదుగా వస్తుంటాయి. చాలా రోజుల తర్వాత తెలుగు తెరపైకి వచ్చిన ఓ కొత్త కథ... 'పరదా'. హీరో, హీరోయిన్, కమర్షియాలిటీ-... తరహా లెక్కల్ని పట్టించుకోకుండా చేసిన ఓ సాహసోపేతమైన ప్రయత్నం. ముగ్గురు మహిళల స్నేహాల్ని, ఒకరి సమస్య కోసం ముగ్గురూ కలిసి చేసిన స్వేచ్ఛా విహారాన్ని అందంగా, ఆలోచన రేకెత్తించేలా ఆవిష్కరిస్తుంది. దైనందిన జీవితాల నుంచి బయటికొచ్చి చేసిన ఆ ప్రయాణం వాళ్లకు ఏం నేర్పింది?వాళ్లలో ఎలాంటి మార్పుని తీసుకొచ్చింది? సమాజం ముందు ఎలాంటి ప్రశ్నల్ని లేవనెత్తిందన్నది ఇందులో కీలకం. లింగ సమానత్వం అంశాన్ని ఓ కొత్త కోణంలో ఆవిష్కరించిదీ చిత్రం. సమానత్వం అంశం ఎప్పుడు ప్రస్తావనకి వచ్చినా అవతలి వాళ్లవైపు వేళ్లు వెళుతుంటాయి. కానీ, ఈ సినిమా అందుకు భిన్నమైన విషయాల్నీ ప్రస్తావించింది. మనుషుల్లో మార్పుని, ఆ అవసరాన్ని సూచిస్తుంది. అయితే, చెబుతున్న కథ కొత్తదైనా... పాతదైనా తెరపై ఎంత ఆసక్తికరంగా సాగిందన్నదే కీలకం. సన్నివేశాలన్నీ ఒక విహారయాత్ర డాక్యుమెంటేషన్‌లా అనిపిస్తుంది తప్ప, కథ కథనాలు ఏమాత్రం ఆసక్తిని రేకెత్తించవు. ముగింపుతోపాటు- పతాక సన్నివేశాలు ఆకట్టు-కుంటాయి. సుబ్బు పాత్రలో ఒదిగిపోయింది అనుపమ పరమేశ్వరన్. ప్రతి సినిమాలోనూ తన కళ్లతోనే భావాలు పలికించే ఆమె ఈ సినిమాలో ఎక్కువభాగం సన్నివేశాల్లో పరదా కప్పుకొనే కనిపిస్తూ ఉంటుంది.

Printed, Published by **Mohammed Murthuza.** Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. **98660 19778, 89789 60131**

# శాంతియుత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.

- వాతావరణ కాలుష్య నివారణకు పర్యావరణహిత విగ్రహాలనే ప్రతిష్టించాలి
- జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య డీజే సౌండ్లకు నిషేధం
- భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొల్పాలి
- జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్




**సంగారెడ్డి ఆగస్టు22( సమయం న్యూస్).:** జిల్లాలో గణేష్ ఉత్సవాలను ప్రశాంతవాతావరణంలో,మతసామరస్యానికి ప్రతీకగానిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ల ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, పోలీస్ శాఖ అధికారుల తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గణేష్ ఉత్సవాలు సహృద్భావ వాతావరణంలో జరగాలని, ప్రతి ఒక్కరు సంయమనం పాటించి జిల్లా ప్రతిష్ట పెంచేలా వేడుకలు జరుపుకోవాలని పిలుపునిచ్చారు.గణేష్ మండపాల ఏర్పాటులో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాల కారణంగా విద్యుదాఘాతం బారిన పడకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. మండపాలకు విద్యుత్ కనెక్షన్లు తప్పనిసరిగా ట్రాన్స్‌కో సిబ్బందిచే పొందాలని, షార్ట్ సర్క్యూట్‌లను నివారించే పరికరాలు అమర్చుకోవాలని తెలిపారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, ప్రజలకు అసౌకర్యం లేకుండా మండపాలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు.కలెక్టర్ ప్రత్యేకంగా పేర్కొంటూ, పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టితో చేసిన విగ్రహాలనే వినియోగించాలని, వాతావరణ కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కలెక్టర్ పి. ప్రావీణ్య పిలుపునిచ్చారు. వినాయక నిమజ్జన కార్యక్రమాల రోజుల్లో జిల్లా అధికారులందరూ అత్యంత అప్రమత్తంగా ఉండి విధుల్లో జాగ్రత్తగా పాల్గొని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.విగ్రహాల ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వినాయక నిమజ్జనం సందర్భంగా ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు సరిపడా క్రేన్లు, గజ ఈతగాళ్లు, అంబులెన్స్, తాగునీరు, బారికేడింగ్, లైటింగ్, పారిశుధ్య సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత శాఖలను ఆదేశించారు.ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేస్తామని, ప్రతి మండప నిర్వాహకులు కూడా కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. డీజే సౌండ్లను నిషేధించామని, భక్తి గీతాలు, భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కలెక్టర్ ఉమా హారతి, డీఆర్ఓ పద్మజ రాణి, మున్సిపల్ అధికారులు, విద్యుత్ శాఖ, పోలీస్, రెవెన్యూ, అగ్నిమాపక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31నాటికి స్పోర్ట్స్ స్కూల్ పనులన్నీ పూర్తి కావాలి

- సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభించాలి
- ఇక ఏమాత్రం ఆలస్యం చేయకూడదు
- విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు ఉండాలి
- రాష్ట్రంలో బెస్ట్ స్పోర్ట్స్ స్కూల్ గా తయారు చెయాలి.
- క్రికెట్ స్టేడియం స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించాలి
- ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం
- అక్కడ క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలి
- దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాలి
- స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**సమయం న్యూస్ వరంగల్ జిల్లా రిపోర్టర్..:** హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన, ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ఎమ్మెల్యే కడియం శ్రీహరి నేతృత్వంలో కుడా ఛైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో కూడా కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.హనుమకొండ : ఈ నెల 31వ తేదీ నాటికి హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా నిర్వహించనున్న స్పోర్ట్స్ స్కూల్ లో అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇంజినీరింగ్ అధికారులు, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కుడా కార్యాలయంలో హనుమకొండ జేఎన్ఎస్ లో తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ లో సౌకర్యాల కల్పన పై కుడా ఛైర్మన్ వెంకట్రాం రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్. నాగరాజు, కలెక్టర్ స్నేహ శబరీష్, జీడబ్ల్యూఎంసీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, ఇతర ఉన్నతాధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్పోర్ట్స్ స్కూల్ లో చేస్తున్న సౌకర్యాలు, వాటి పనుల పురోగతి, స్పోర్ట్స్ స్కూల్ ప్రారంభోత్సవం, ఏర్పాట్లు తదితర అంశాలపై ఎమ్మెల్యేలు, కలెక్టర్, గ్రేటర్ మున్సిపల్ కమిషనర్, స్పోర్ట్స్, ఆర్ అండ్ బీ అధికారులతో ఎమ్మెల్యే కడియం శ్రీహరి చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలోనే మంచి వసతులు కలిగిన పాఠశాలగా ఉండాలని, వరంగల్ స్పోర్ట్స్ స్కూల్ బాగుందని విద్యార్థులు చాటిచెప్పే విధంగా సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. ఆగస్టు 31లోగా స్పోర్ట్స్ స్కూల్ నిర్వహణకు సంబంధించిన అన్ని వసతులు, సౌకర్యాలు కల్పనకు సంబందించిన అన్ని పనులు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్ లో సౌకర్యాలు కల్పించడంలో అధికారులు ఆలస్యం చేయొద్దు అని అన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలో స్పోర్ట్స్ స్కూల్ ను ప్రారంభించుకునే విధంగా ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. జేఎన్ఎస్ లో ఏర్పాటు చేసే స్పోర్ట్స్ స్కూల్ లో తాగునీటి సౌకర్యం, టాయిలెట్స్, స్పోర్ట్స్ విద్యార్థులకు వసతి, భవనాలకు రంగులు వేయడం, లైట్లు, తదితర ఏర్పాట్లను సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు త్వరగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో శాశ్వత స్పోర్ట్స్ స్కూల్ నిర్మాణానికి అన్నీ అనుకూలంగా ఉన్న భూములను త్వరగా గుర్తించాలని కలెక్టర్ స్నేహ శబరీష్ కు సూచించారు. హైదరాబాద్, ఇతర నగరాల్లోని స్పోర్ట్స్ స్కూల్స్ లో ఉన్న సౌకర్యాలు, సదుపాయాలను పరిశీలించాలన్నారు. వరంగల్ లో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటు, సౌకర్యాల కల్పనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ప్రాముఖ్యతను చూపిస్తున్నారని పేర్కొన్నారు. మడిపల్లి, ధర్మసాగర్ ఏరియాలలో స్పోర్ట్స్ స్కూల్ ఏర్పాటుకు ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించాలన్నారు. అలాగే క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు సంబందించి స్థలాన్ని వెంటనే గుర్తించాలని తెలిపారు. ధర్మసాగర్ మండలం ఉనికిచర్ల వద్ద ఉన్న 22ఎకరాలు క్రికెట్ స్టేడియం ఏర్పాటుకు అనువైన స్థలం అని వెల్లడించారు. ఆ స్థల సేకరణకు ఉన్న అడ్డంకులను వెంటనే తొలగించేందుకు జిల్లా కలెక్టర్, మున్సిపల్ కమిషనర్, కూడా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వీలైనంత తొందరగా స్థల సేకరణ పూర్తి చేయాలనీ అన్నారు. దేవునూరు గుట్టలను ఎకో టూరిజం హబ్ గా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నగరానికి అతి దగ్గరలో ఉన్న దేవునూరు గుట్టలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు కూడా హామీ ఇచ్చారని తెలిపారు. దీనిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఎకో టూరిజం డెవలప్ చేయడం ద్వారా ఆ ప్రాంతం మంచి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు.ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా యువజన క్రీడాధికారి అశోక్ కుమార్, కుడా పీవో అజిత్ రెడ్డి, శాఖల అధికారులు పాల్గొన్నారు

# పదవీ విరమణ పొందనున్న ఉద్యోగుల పెన్షన్

- జిపిఎఫ్ చెల్లింపు పత్రాల సమర్పణలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పత్రాలను అధికారులు సమర్పించాలి
- ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ పై అదాలత్



**హనుమకొండఆగస్ట్22( సమయం న్యూస్):** పదవీ విరమణ పొందే ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ చెల్లింపు పత్రాలను ఎలాంటి పొరపాట్లు లేకుండా డీడీవోలు అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాలని ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి లో విశ్రాంత ఉద్యోగుల పెన్షన్, జిపిఎఫ్ సమస్యలపై డిడివోలు, ఖజానా శాఖ అధికారులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ పై ఏజీ, ఖజానా శాఖ ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. రిటైరైన తర్వాత వచ్చే బెనిఫిట్స్ గురించి పూర్తిగా తెలుసుకోవాలన్నారు. పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి అన్ని పత్రాలు సరిగా ఉన్నాయా లేదా అని తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం విశ్రాంత ఉద్యోగులు పెన్షన్, జిపిఎఫ్ పొందడానికి ట్రెజరీలో అధికారులు ఎలాంటి పొరపాట్లు చోటు చేసుకోకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ చందా పండిట్, హైదరాబాద్ ఏజీ కార్యాలయ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ అభయ్ అనిల్ కుమార్ సోనర్కర్, నరేష్ కుమార్, ఇతర అధికారులు మాట్లాడుతూ పెన్షన్, జిపిఎఫ్ సమస్యల పరిష్కారం కోసం అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించామని, వాటి పరిష్కారానికి బృందాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెన్షనర్లకు పెన్షన్ చెల్లింపు ఆర్డర్లు, జిపిఎఫ్ మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ జిల్లాల రెవెన్యూ అధికారులు వై వి గణేష్, విజయలక్ష్మి, జిల్లా ఖజానా శాఖ అధికారి శ్రీనివాస్ కుమార్, ఉమ్మడి జిల్లాలోని డీడీవోలు, పెన్షనర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతి, ప్రజల జీవనో పాదులు కోసమే పనుల జాతర ముఖ్య ఉద్దేశ్యం

- జిల్లా కలెక్టర్ విజేందిర బోయి



**మహబూబ్ నగర్ ఆగస్టు 22( సమయం న్యూస్) :** పల్లెల ప్రగతికి,ప్రజల జీవనోపాదులు మెరుగుపర్చేందుకు పంచాయతీ రాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారాపల్లెల్లో రెండో విడత 'పనుల జాతర' కార్య క్రమం నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తెలిపారు.శుక్రవారం జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో పనుల జాతర 2025 లో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ద్వారా వివిధ పనులకు జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి భూమి పూజ చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీరాజ్, గ్రామీణాభి వృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్ట బోయే కొత్త పనులను,గత సంవత్సరం చేపట్టి పూర్తి చేసిన పనులను ఏకకాలంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం పనుల జాతర-2025' కార్యక్రమానికి శుక్ర వారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తుంది. కొత్త పనులకు భూమిపూజ చేయనుంది.పనుల జాతరలో భాగంగా జడ్చర్ల మండలం పోచమ్మ గడ్డ తండా లో ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ దగ్గర మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన కమ్యూనిటీ సోక్ పిట్ కు, పాప్యా నాయక్, ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత కు జిల్లా కలెక్టర్ భూమి చేసి పనులు ప్రారంభించారు.ఉద్యాన మొక్కల ప్లాంటేషన్ లో భాగంగా సీత్యా మహిళా పొలం గట్టు మీద కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు.పొలంలో గట్టు మీద 60 కొబ్బరి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు.అనంతరం పారిశుద్ధ్య కార్మికుల లో best worker గా నేనావత్ శంకర్ ను., ఉపాధి హామీ పథకం లో 100 రోజులు పూర్తి చేసుకున్న నేనావత్ గోపాల్ ను కలెక్టర్ సన్మానించారుపనులు ప్రారంభం చేయడానికి లబ్ధిదారులు పండ్ల తోటల కింద .బాబ్య నాయక్..మామిడి పండ్ల తోటలు ,సీథీ W/o గోపాల్.. కొబ్బరి మొక్కలు.. ఇంకుడు గుంత సాయి కుమార్ S/o భీచ్య.. లకు కలెక్టర్‌వర్క్ ఆర్డర్స్ అందించారు..కార్యక్రమంలో పాల్గొన్న వారి వివరాలు.... ఎంపిడిఓ విజయ కుమార్, సరోజ, కార్యాలయం నుండి కార్యక్రమ ప్రత్యేక అధికారి శోభా రాణి, విజయ భాస్కర్, కృష్ణయ్య, శిరీష, ఆనందం, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు

# విద్యా ప్రమాణాలు బాగుండాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్
- హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జడ్పీ హైస్కూల్,
- అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**హనుమకొండ ఆగస్ట్ 22( సమయం న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అందించే విద్యా ప్రమాణాలు బాగుండాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఉపాధ్యాయులకు సూచించారు. హసన్ పర్తి మండలం వంగపహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇదే ప్రాంగణంలో ఉన్న అంగన్వాడి కేంద్రాలను జిల్లా కలెక్టర్ శుక్రవారం తనిఖీ చేశారు. ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పలు తరగతులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఏడు, పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. పదో తరగతి గదిలో సాంఘిక శాస్త్రంలోని జాతియోధ్యమ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు బోధిస్తుండగా పాఠ్యాంశంలో ఉన్నట్లుగా దేశ పటాన్ని చూపిస్తూ ఆనాటి ప్రాంతాలను విద్యార్థులు గుర్తించాలని కలెక్టర్ సూచించగా విద్యార్థులు గుర్తించారు. లెర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహించిన ప్రారంభ పరీక్ష , దానికి సంబంధించిన జవాబు పత్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఏడో తరగతి విద్యార్థులతో ఆ ప్రశ్న పత్రంలోని ప్రశ్నలకు విద్యార్థులను కలెక్టర్ జవాబులు అడిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను ఉపాధ్యాయులు మెరుగుపరచాలని సూచించారు. త్వరలో పాఠశాలను మళ్లీ సందర్శిస్తానని, ఆ రోజు నాటికి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మరింత మెరుగుపరచాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా ప్రమాణాలతో పాఠ్యాంశాల బోధన సాగించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అదేవిధంగా పాఠశాల ప్రాంగణంలోనే ఉన్న అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారుల సంఖ్య, అక్కడ అందుతున్న సౌకర్యాలను గురించి ఆరా తీశారు. గ్రామానికి చెందిన విద్యార్థులు బయటకు వెళ్లి చదువుకోవడానికి గల కారణాలను ఆరా తీసి నివేదికను సమర్పించాలని ఎంఈఓ శ్రీనివాస్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, స్థానిక తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంఈఓ శ్రీనివాస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యాస్పిరేషన్ బ్లాక్ లో చేపట్టే పనులు పై సమీక్షా

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాల పల్లి ఆగస్టు22( సమయం న్యూస్).:** శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో యాస్పి రేషన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమణ యాడ్ల సమావేశం నిర్వహించారు. ఆస్పిరేషనల్ బ్లాక్ అయినటువంటి పలిమెలను హెల్త్ ఇండికేటర్స్ నివేదిక తీసుకొనుటకు 18వ తేదీ నుండి నేటి వరకు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రమణ యాడ్ల జిల్లాలో పర్యటన చేశారు. ఇందులో భాగంగా నీలంపల్లి, పంకెన, పలిమెల మహా ముత్తారం, కాళేశ్వరం బ్రాహ్మణపల్లి, రేగొండ ఆరోగ్య కేంద్రాలను గత నాలుగు రోజుల నుండి సందర్శించడం జరిగింది. డెవలప్మెంట్ పెర్ఫార్మెన్స్ నివేదికను శుక్రవారం కలెక్టర్ కు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకొనుటకు అంగీకరించడమైనది. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, DMHO మధుసూదన్ , ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.



**మహబూబాబాద్ ఆగస్ట్.22( సమయం న్యూస్). :** విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ మండలం రెడ్యాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆశ్రమ పాఠశాల తరగతి గదులను, చుట్టూ పరిసరాలను, టాయిలెట్స్ పరిశీలించి వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పై అప్రమత్తంగా ఉండాలని అన్నారు. విద్యార్థుల యొక్క గదులను, వంటగదిని, డైనింగ్ హాలును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.తరగతి గదిలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులతో మాట్లాడుతూ ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకొని, వాటిని సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు.విద్యార్థులు విద్యను అభ్యసించడంలో మెలుకువలు నేర్చుకోవాలని అన్నారు. టీచర్స్ విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యను బోధించాలని తెలిపారు.ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు

# భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం

నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి

స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు పై సమీక్షా సమావేశం

శుభ్ కన్సల్టెన్సీ వారి ఆధ్వర్యం లో దృశ్య మాధ్యమ ప్రదర్శన



**వరంగల్ ఆగస్టు22( సమయం న్యూస్). :** భారీ వరదలు తట్టుకోవడానికి అనువుగా స్ట్రాం వాటర్ డ్రైన్ల నిర్మాణం జరగాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని మేయర్ కాన్ఫరెన్స్ హాల్ లో శుభ్ కన్సల్టెన్సీ వారి ద్వారా స్ట్రాం వాటర్ డ్రైన్ ప్రాథమిక డిజైన్,ఎస్టిమేట్ పై నిర్వహించిన దృశ్య మాధ్యమ ప్రదర్శన కార్యక్రమం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి పాల్గొని సమర్థవంతం చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ నగరం లో భారీ వర్షాల వల్ల నగరం ముంపునకు గురికాకుండా లైన్ విభాగాలైన ఇరిగేషన్, బల్దియా ఇంజనీరింగ్ అధికారులు శానిటేషన్ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి కన్సల్టెంట్ వారు ఏర్పాటు చేసిన దృశ్య మాధ్యమ ప్రదర్శనను తిలకించి మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా స్ట్రాం వాటర్ డ్రైన్ల ఏర్పాటు తో పాటు బాటిల్ నెక్ ల ఏర్పాటు తో పాటు సమస్యాత్మకం గా ఉన్న ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలు ముంపు కు గురయ్యే ప్రాంతాల పై దృష్టి సారించి ప్రాధాన్యత క్రమం లో డ్రైన్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని లైన్ అంచనాలు తయారు చేయాలని, సమగ్ర సమాచారం తో అన్ని అంశాలను క్రోడీకరించి తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఇంచార్జి ఎస్ ఈ మహేందర్ ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవికుమార్ సంతోష్ బాబు ఇరిగేషన్ ఈ ఈ శంకర్ చౌహాన్ డి ఈ లు హర్షవర్ధన్ మధుసూదన్ డి ఈ లు ఏ ఈ లు కన్సల్టెంట్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ఫిస్ట్ ర్యాంక్ లో ఉత్తీర్ణత సాధించాలి:జిల్లా కలెక్టర్

**సూర్యాపేట ఆగస్టు 22( సమయం న్యూస్):** విద్యా ర్థులు బాగా చదివి 10వ తరగతి వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవార్ ఆకాక్షించారు. శుక్రవారం చివ్వెంల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భవిత కేంద్రం, తహసీల్దార్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జడ్పీ హెచ్ ఎస్ పదవతరగతి విద్యార్థులకు జరుగుతున్న బయో సైన్స్ సబ్జెక్టు ను డిజిటల్ భోధన పద్ధతిలో విద్యార్థులతో కలిసి బెంచి పై కూర్చుని విన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలని, సెప్టెంబర్ ఒకటో తారీకు నుండి అదనపు తరగతులు నిర్వహించాలని, విద్యార్థులు మంచిగా చదివి,మంచిగా రాయటం ప్రాక్టీస్ చెసి మంచి మార్కులు తెచ్చుకోవాలని కోరారు. తదుపరి భవిత కేంద్రం సందర్శించి సైగలతో అంకెలు, కలర్స్ మ్యాచింగ్ లను విద్యార్థులతో చేపించారు. తహసీ ల్దార్ కార్యాలయం ఎదురుగా సోని అనే లబ్దిదారు నిర్మిస్తు న్న ఇందిరమ్మ ఇంటిని పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వారికి ఇసుక ఉచితంగా అందజేయాలని తహసీ ల్దార్ ని ఆదేశించారు. ఇందిరమ్మ ఇంటిని నిర్మించుకు నేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులను గుర్తించి వారికి మహిళ సంఘాల ద్వారా లక్ష రూపాయల రుణం ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

తహసీల్దార్ కార్యాలయం లో భూ భారతి ఆర్జీలపై తహసిల్దార్ తో సమీక్షించారు...తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాఫ్ హాజరు రిజిస్టర్, ఎ యన్ సి రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ డి డి వివరాలు, ఇప్పటి వరకు ఈ నెలలో ఎన్ని ప్రసవాలు జరిగాయని డాక్టర్ భవానిని అడిగారు. ఈ డి డి క్యాలెండర్ ను పీహెచ్సీలో అందరికీ కనిపించే విధంగా ప్రదర్శించాలని, ఆశా కార్యకర్తల ద్వారా ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు అయ్యే విధంగా చూడాలని అన్నారు. తహసీల్దార్ ప్రకాష్, ఎం పిడిఓ సంతోష్ కుమార్, మెడికల్ అధికారి భవాని,ఆయుష్ డాక్టర్ పార్థ సారధి,ప్రధానోపాధ్యా యురాలు కళారాణి, భవిత కేంద్రం ఇంచార్జి పద్మ,ఉపాధ్యాయులు, అధికారులు,స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

- ● జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- ● కొత్త అసైన్మెంట్ భూములకు అర్హుల జాబితా సిద్ధం చేయాలి
- ● రెవెన్యూ శాఖ సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి, ఆగస్టు-22:( సమయం న్యూస్) -:** భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రెవెన్యూ శాఖ పై అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం, భూ భారతి దరఖాస్తుల, ప్రజావాణి దరఖాస్తులు, మీ సేవా దరఖాస్తులు, పెండింగ్ భూ సేకరణ తదితర అంశాల పై కలెక్టర్ మండలాల వారీగా సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు నోటీసుల జారీ పూర్తి చేశామని, ఈ దరఖాస్తుల ఆన్ లైన్ లో నమోదు చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు.

భూ భారతి పోర్టల్ ద్వారా వచ్చే దరఖాస్తులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని అన్నారు. ప్రతి మండలంలో గ్రామాల వారిగా కొత్త అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తుల, అర్హుల వివరాల జాబితా అందించాలని అన్నారు. ఆగస్టు నెలాఖరు వరకు భూ సమస్యల దరఖాస్తులు ఆన్ లైన్ నమోదు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ప్రైవేటు పట్టా భూములలో సదా బైనమా దరఖాస్తులను హైకోర్టు అనుమతి వచ్చిన తర్వాత పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పీఓటీ కేసులలో కొత్త అసైన్మెంట్ భూమి కింద ప్రభుత్వం లబ్ధి చేకూర్చేందుకు అర్హుల జాబితా సిద్ధం చేసుకోవాలని, ప్రభుత్వ తదుపరి ఆదేశాల ప్రకారం ఈ అసైన్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు.

నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు పరిష్కరించాలని అన్నారు. మనమే రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు తీసుకుని తిరస్కరిస్తే అనవసరంగా అసంతృప్తి వస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తు తప్పనిసరిగా పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులు ఏదైనా డాక్యుమెంట్ ఉంటే ఆమోదించే పరిస్థితి ఉంటే వాటిని ఫాలో అప్ చేయాలని అన్నారు. భూ సమస్యల దరఖాస్తుల డిస్పోజల్ వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి.గంగయ్య, సురేష్ , ఏడి సర్వే ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్ , తహసిల్దార్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 31లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్

**పెద్దపల్లి, ఆగస్టు -22( సమయం న్యూస్). :** ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని , టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు . ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు https://telanganaepasscbbgov.in ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ , బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

# మేయర్ ను కలిసిన డిప్యూటీ కమిషనర్

డిప్యూటీ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన సమ్మయ్య..

**వరంగల్ ఆగస్టు22( సమయం న్యూస్).:** ఇటీవల బల్దియా డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన సమ్మయ్య శుక్రవారం నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి నీ ప్రధాన కార్యాలయం లోని మేయర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భం గా మేయర్ డిప్యూటీ కమిషనర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

